

నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
5 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


## ఎన్నికల బరి తెగింపులో..

# చంద్రగిరి ముఠా! ఒంగోలు బ్యాచ్!

= ఓటు స్మగ్లింగ్‌కు తెరలేపిన వైకాపా
= పొదిలిలో మకాం వేసిన చంద్రగిరి ముఠా
= చెవిరెడ్డి పేరిట అన్ని నియోజకవర్గాల వాలంటీర్లకు తాయిలాలు
= ఓటర్లు, వాలంటీర్లను ప్రలోభపెడుతున్న ఒంగోలు బ్యాచ్
= ప్రకాశంలో ప్రలోభాలు జగరగడం లేదనే విధంగా ఎన్నికల అధికారులు
= తమకు ఏదీ పట్టనట్లు అధికార వ్యవస్థలు
= చెవిరెడ్డి, బాలినేని తీరుపై ఆగ్రహిస్తున్న వైకాపా క్యాడర్
= జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
= ఓటమి భయంతో దిగజారుడు బాలినేని రాజకీయం: తెదేపా














చంద్రగిరి ముఠా ప్రకాశంలో దిగింది. తాయిలాల పేరిట ఓటు స్మగ్లింగ్‌కు తెరలేపింది. ఒంగోలు బ్యాచ్‌ను కలుపుకొని అడ్డదారులు తొక్కుతున్నారు. అంతా బహిరంగంగా జరుగుతున్న అధికారులు పట్టనట్లు ఉన్నారు. ఇప్పటికే వాలంటీర్లను ఎన్నికల అక్రమాలకు సిద్ధం చేస్తున్నారు. నియోజకవార్గలలో చంద్రగిరి ముఠా తిష్టవేసి తాయిలాలతో కుట్రలకు పాల్పడుతున్నా త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాల్సిన ఎన్నికల అధికారులు అధికార పార్టీ చేతుల్లో కీలుబొమ్మలుగా మారడంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల కోడ్‌కు వారం రోజులు ఉండగానే ఎన్నికల అక్రమాలకు సిద్ధమయ్యారు. ఎన్నికల్లో గెలుపు కోసం దొంగదారులు వెతుకుతున్నారు. ఇందులో భాగంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన ముఠా పొదిలి కేంద్రంగా మకాం వేసి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో తమ అనుచరులను రంగంలోకి దింపి ఎన్నికల్లో ఓటర్లను దారి మళ్లిం చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓటర్ల పూర్తి సమాచారం వాలంటీర్ల వద్ద ఉందని గమనించిన అధికార పార్టీ నాయకులు వాలంటీర్లు ఎన్నికల నాటికి ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని

మిగతా 3లో

# 6న సీఎం జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన

**సీఎం చేతులమీదుగా వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం**
**ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ**

మార్కాపురం, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు ఈ నెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, యర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్‌లతో కలిసి యర్రగొండపా లెం నియోజకవర్గం, దోర్నాల మండలం, కొత్తూరు గ్రామం, ప్రాజెక్ట్ ప్రదేశాన్ని సందర్శించి, ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించిన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత హెలీప్యాడ్ ప్రదేశాన్ని,

మిగతా 3లో



## తెదేపాతోనే బీసీల అభివృద్ధి

**5న గుంటూరు జయాహో బీసీ సభకు తరలిరండి**
**జగన్ బీసీలపై కక్షతోనే సబ్‌ప్లాన్ నిధులు మళ్లింపు**
**బీసీల అభ్యున్నతికే డిక్లరేషన్ ఇస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే**
**బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్య క్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత కమిటీ ఆధ్వర్యంలో జరిగే జయహెూ బీసీ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపుని చ్చారు. గుంటూరులో జరిగే ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. బీసీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం నిర్వహించనున్న ఈ సభ చరిత్రలో నిలిచిపో తుందన్నారు. సీఎం జగన్ బీసీలపై కక్షతోనే బీసీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. బీసీలపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే బీసీలను చిన్నచూపు చూస్తున్నార న్నారని మండిపడ్డారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి బీసీలకు అన్యాయం చేశారన్నారు. బీసీల అభివృద్ధికి, బీసీల నిదులపై డిక్లరేషన్ ఇస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే అన్నారు. బీసీలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సీఎం అవ్వగానే బీసీలకు ప్రత్యేక

మిగతా 3లో



## నీ భాష మార్చుకో బాలినేని..

ఏకవచనంతో పిలవడం మానుకో
ప్రజల కోసం రాజకీయాలు చేద్దాం, ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం
హైదరాబాద్‌లో నువ్వుంటే ఒంగోలు ఎలా అభివృద్ధి చెందుతోంది?
మళ్లీ మోసగించేందుకు ప్రజలకు తాయిలాలు
అవినీతి సొమ్ముతో ఏదైనా చేస్తావు.. ఇంటికో కారు ఇచ్చుకో
తండ్రి, కొడుకుల మాయమాటలను ప్రజలు నమ్మరు
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్
17వ డివిజన్‌లో 'జనం కోసం జనార్దన్'కు విశేష స్పందన



3 లో..





## తనయుడి ప్రారంభోత్సం.. తండ్రి ఆనందం!!

నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌రెడ్డితో ప్రారంభోత్సవం
శిలాఫలకంలోనూ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని పేరు
దగ్గరుండి చట్టాలను, నిబంధనలను
అతిక్రమింపజేసిన మంత్రి ఆదిమూలపు సురేష్
ఏ అధికారంతో ప్రణీత్‌రెడ్డి ప్రారంభం చేశారంటున్న ప్రజలు
ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చిన వైనం
ప్రోటోకాల్ నిబంధనలు తుంగలోకి.. విమర్శలు వెల్లువ
కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న టిడిపి వర్గీయులు

3 లో..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన విశ్వహిందూ పరిషత్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం మద్దిబోయినవారిపాలెం వెళ్ళు దారిలో శ్రీ సత్యన్నారాయణ స్వామి దేవస్థానంలో విశ్వ హిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో శివాష్టకం, లింగాష్టకం, సత్యన్నారాయణ స్వామి వారి భక్తి గీతాలు ఆలపించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివన్నారాయణ, సింగరావు, శేషగిరి, మద్దుల.వెంకటేశ్వరావు,ఆలూరి నాగ రాజు, అంగలకుదురు నటరాజన్, గృహలక్ష్మి,లలిత,కళ, శివ,మాలతి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గన్ మాన్ గోపిరెడ్డి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించిన పిన్నెల్లి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లోని ఉప్పరపాలెం కి చెందిన గోపిరెడ్డి గత కొంతకాలంగా మాచర్ల ఎమ్మెల్యే వద్ద గన్ మాన్ గా పని పనిచేస్తున్నారు అయితే ఆదివారం కుటుంబ సభ్యులను చూడటానికి మాచర్ల నుండి టూ వీలర్ మీద వస్తూ ఉండగా ఆదివారం బాపట్ల రూరల్ అయినటువంటి మాచవరం, ఈతేరు మధ్యలో బస్సు ఢీకొనగా అక్కడికక్కడే మరణించిన గోపిరెడ్డి. విషయాన్ని తెలుసుకున్న మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బాపట్ల విచ్చేసి దిగ్భ్రాంతి గురై గన్ మెన్ గోపిరెడ్డి పార్థోదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ?5,00,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## అక్రిడిటేషన్ కొరకు సీనియర్ జర్నలిస్ట్ స్పందనలో అర్జీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో గత 20 సంవత్సరాలుగా తాను జర్నలిస్టుగా పనిచేస్తున్నప్పటికీ తనకు జర్నలిస్ట్ గుర్తింపు కార్డు ఇవ్వలేదని జిల్లా కలెక్టర్ కి సోమవారం స్పందన కార్యక్ర మంలో జి.నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు.2011- 2012 సంవత్సరంలో కూడా తనకు మం జూరు అయినదని కూడా ఆయన పేర్కొ న్నారు. 2023 నవంబర్ లో ఫ్రీ లాన్స్ జర్నలిస్టుగా అక్రిడిటేషన్ మంజూ రు కొరకు దరఖాస్తు చేశానని కనుక తనకు వెంటనే మంజూరు చేయించాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో నాగేశ్వరరావు కోరారు.

## విద్యార్థులు పెన్నులు నోటుబుక్స్ పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం వెన్నెలకంటినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోటు బుక్స్ పంపిణీ సోమవారం జరిగింది. గ్రామస్తులు మాడా బుజ్జిబాబు పాఠశాలలోని 18 ఎస్టీ విద్యార్థులకు పెన్నులు ,నోటు బుక్స్ అందజేశారు.బుజ్జిబాబుకు పాఠశాల తరుపున ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు బి.విజయకుమార్ ,విద్యాకమిటి వైస్ ఛైర్మన్ రాచూరి ఉమాదేవి, చెవురి సుభాషిణి ,కనుమూరి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలు పునరావృతం పై ఆగ్రహించిన సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన అర్జీలకు నిర్ణయిత గడువులోగా అధికారులు పరిష్కారం చూపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారు. స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా నలు మూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీల ద్వారా వినతి పత్రాలు సమర్పించారు. తన పరిధిలోని వాటికి ఆయన అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిని పరిశీలించి, విచారించాలని ఆన్ లైన్ ద్వారా మండల స్థాయి అధికారులకు సూచించారు.స్పందన అర్జీలు పెండింగ్ లో ఉండరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పునరావృతం అవుతున్నాయని వివరించారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు. రెపల్లె ఆర్డీవో వద్ద మూడు, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ శాఖలో రెండు, చీరాల ఆర్డీవో వద్ద రెండు, సిపిడిసిఎల్ వద్ద 2, పోలీస్ శాఖలో ఏడు అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. చుక్కల భూమి నుంచి తొలగించాలంటూ వచ్చిన దరఖాస్తులు 19 పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల పంపిణీ కొరకు కొన్ని మండలాలలో నేటికీ భూమి గుర్తించక పోవడం ఏమిటని తహసిల్దార్ లను నిలదీశారు. ప్రత్యేక దృష్టి సారించి భూమి గుర్తించాలని, సత్వరమే ఆ భూమిని కేటాయించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో మండల స్థాయి అధికారుల జాప్యంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మిగ్ జాం తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ఈనెల ఆరో తేదీన నష్టపరిహారం పంపిణీ జరగనుందన్నారు. పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమం నూరు శాతం లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు నిర్మాణాలు పూర్తిచేసిన18 గ్రామ సచివాలయాలు, 10 రైతు భరోసా కేంద్రాలు, 7 ఆరోగ్య కేంద్రాల భవనాలను వారంలోగా ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె వాసి బాపట్ల నాగరాజు కలావ లో ఆత్మహత్యాయత్నం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబోట్ల వారి పాలెం నాగరాజు కాలవలో రేపల్లె పట్టణం 24 వ వార్డు నేతాజీ నగర్ చెందిన ఆలపాటి ప్రసాద్ 42 వయసు ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ నందు తీసుకున్న వివరాలు ఇలా ఉన్నాయి. ఆలపాటి ప్రసాద్ వృత్తి రీత్యా రేపల్లె బస్టాండ్ సెంటర్లో తోపుడు బండిపై అల్పా హారం అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు సంవత్సరం కిం దట అతని భార్య అనారోగ్యంతో మృతి చెందటంతో మాన సిక ఆలోచనలతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకో వాలని నిర్ణయించుకున్నాడు. హెూటల్ ముగించుకొని చీరాలలో ఉంటున్న తన తమ్ముడి దగ్గరికి వెళ్లి దారిలో ఎక్కడన్నా ఆత్మహత్య చేసుకుందామన్న ఆలోచనతో రేపల్లె నుండి చీరాలకు బయలుదేరి మార్గం మధ్యలో నాగరాజు కాలవలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు దారిని పోతున్న ప్రయాణికులు చూసి స్థానికులకు తెలియపరచగా వారు రూరల్ పోలీస్ స్టేషన్ నందు చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శ్రీహరి హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకొని రూరల్ ఎస్సై, సిబ్బంది సహాయంతో కాలవలో తేలాడుతున్న ప్రసాద్ ను పడవ ద్వారా ఒడ్డుకు చేర్చి స్థానికులు సాయంతో 108 వాహనంలో ఎక్కించి బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. డాక్టర్ భరత్ పర్యవేక్షణలో బాధితుడికి ప్రాణహాని లేదని 24 గంటల సమయం మా పర్యవేక్షణలో ఉంచుకొని వైద్యం అందిస్తామని తెలిపారు.

# తెలుగు అనువాద గీతాంజలి కావ్యాల పుస్తక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన విరచిత గీతాంజలి కావ్యలను తెలుగుకు అనువాదం చేసిన సాహితి వేత్త ఆధ్యాత్మిక గ్రంథ విశ్లేషకులు, రచయిత, సాహిత్య రత్న దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు ఏర్పాటు చేసిన గీతాంజలి కావ్య ఆవిష్కరణ సభ కార్యక్రమం ఏర్పాటు చేసారు. సాహితీ వేత్త,చరిత్ర పరిశోధకులు, రంగస్థలనట ప్రయోక్త మన్నే శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కలసి గీతాంజలి కావ్య పుస్తకమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమము లో బసవమ్మ, వీర రాఘవయ్య, కొల్లా విరయ్య చౌదరి, మధుమలతి,గురవయ్య చౌదరి, దండమూడి ప్రభాకర రావు, విజయ రాఘవేంద్ర, దొప్పలపూడి రామ మోహన్ రావు, అంగలకుదురు సత్యనారాయణ, గొలపల శ్రీనివాస రావు, తానికొండ దయా బాబు, మందపాటి ఆంధ్రయ్య, ఫరీద్ మస్తాన్, కొల్లూరి వెంకట రావు, సురగాని శేఖర్, బూర్లె రామ సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె అభివృద్ధి అనగాని అన్నతోనే సాధ్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె నియోజకవర్గం అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ తోనే సాధ్యం అవుతుందని బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా ఏడుకొండలు అన్నారు సోమవారం రేపల్లె మండలం లంకవానిదిబ్బ గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు కు గ్యారంటీ ప్రోగ్రాం లో పాల్గొని ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు అనంతరం ఏడుకొండలు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి చెందిందని వైయస్సార్ ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా నూతనంగా వేసింది ఏమీ లేదని ఆరోపించారు అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గాన్ని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అనగాని సత్య ప్రసాద్ ను గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ , రాష్ట్ర నాయకులు పంతాని మురళీధరరావు, కొక్కిలగడ్డ వెంకటేశ్వరరావు, రేపల్లె రూరల్ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కోపనాతి రాజశేఖర్, తెలుగుదేశం - జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 29 వ వారంకు చేరుకున్న రాజన్న ప్రసాదం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆహార ధాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ అభిమాని రామరాజు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రాజన్న ప్రసాదం సోమవారంకు 29 వ వారంకు చేరుకొంది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ దివంగత మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ అట్ల బ్రహ్మానందరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన భార్య పద్మావతీ పేదలు, బాటసారులు, వృద్ధులు 250 మందికి చికెన్ బిర్యానీ, కలియా, మజ్జిగను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పద్మావతి ,మాజీ సర్పంచ్ బి.శ్రీనివాసరావు ,అట్ల కోటిరెడ్డి ,కుంచాల నాగిరెడ్డి ,తాతపూడి మనోహర్, పిట్ల భల్లారెడ్డి,శ్రీకాంత్ ,ఎట్రా దుర్గారెడ్డి ,శ్రావణ్ , యాసిన్ ,బల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం ను కలసిన ఉప సర్పంచ్ పఠాన్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కర్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ ,అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.రేవంత్ రెడ్డిని తన గృహంలో కలసిన వారిలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు ,సూహెల్ ఖాన్ ,షేక్ హబీబ్ ,షేక్ ఇబ్రహీం ,షేక్ రషీద్ తదితరులు ఉన్నారు.



# శాంతి కుమారి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీమంత్రి

వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు మండలం వెల్లబాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కంఠంనేని రవి, సతీమణి కంఠంనేని శాంతి కుమారి(48)పెద్దకర్మలో పాల్గొని నివాళులు అర్పిం చిన మాజీ మంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ పొ లిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు.ఈయనతో పాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజ య బాబు,వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమ న్వయకర్త ఉసా రాజేష్, విష్ణు మొలకల శ్రీనివాస రావు, కొల్లి వెంకటేశ్వరరావు,కోగంటి రాజేష్,తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.

## తెదేపాతోనే బీసీల అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** రక్షణ చట్టం తీసుకువస్తామని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ బీసీ డిక్లరేషన్ను ప్రకటిస్తుందన్నారు. బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేసిన మోసం నుండి కోలుకుని ఎదిగేలా ప్రోత్సహం చడమే టీడీపీ లక్ష్యం అన్నారు. 5వ తేదీన గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భారీ సభకు బీసీ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం ప్రకటించాలన్నారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

**ఎన్టీఆర్ భవన్ వేదికగా పార్టీలో చేరికలు**

వైసీపీకి చెందిన నూతలపాడు, వంకాయలపాడు గ్రామాలకు చెందిన యువ కులు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం రాత్రి హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వారు పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నూతలపాడు కు చెందిన మార్పు జయరాజు, శీలం రాజా, మేడిద ఐజాక్, శీలం లాజరు, వంకాయలపాడుకు చెందిన సాదు బాబురావు, బత్తుల శ్యామ్, బత్తుల జయపాల్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏకష్టం వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటానని, పార్టీ అండగా ఉంటుందన్నారు.

## తనయుడి ప్రారంభోత్సం.. తండ్రి ఆనందం!!

సూర్యప్రతినిధి, ఒంగోలు

అతను ప్రజాప్రతినిధి కాదు.. ఆ ప్రాంతంతో ఎలాంటి సంబంధం లేదు.. కానీ అతని తండ్రి కళ్ళలో ఆనందం కోసం నిబంధనలను గాలికొదిలారు... చట్టాలను నిబంధనలను పరిరక్షించాల్సిన మంత్రే సాక్షాత్తూ నిబంధనలను ఉల్లంఘించి ఆ వ్యక్తితో ప్రారంభోత్సవాలు జరిపించడం విమర్శల పాలైంది. కొండెపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలం చింతలపాలెం గ్రామంలో సచివాలయ బిల్డింగ్, ఆర్‌బికె, వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవనాల ప్రారంభకులు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేరును శిలా ఫలకాల మీద వేయించారు. కానీ ఈ కార్యక్రమానికి ఆయన రాక పోవటంతో ప్రజాప్రతినిధి కాకపోయినా ఆయన తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డితో ప్రారంభోత్సవం నిర్వహించడం విమర్శలకు దారితీస్తుంది. చట్టాలను నిబంధనలను పాటించాల్సిన స్వయాన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ దగ్గరుండి ప్రణీత్‌రెడ్డితో ప్రారంభోత్సవాలు చేయించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి ఉన్నప్పటికీ ప్రోటోకాల్ నిబంధనలను పక్కనపెట్టి అధికారులు ఇలాంటి చర్యలు చేయడం ప్రోటోకాల్ నిబంధన ఉల్లంఘన అని టిడిపి వర్గీయులు అంటున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో అధికారులు ప్రమేయం లేకుండా కేవలం పార్టీ వర్గీయుల ప్రమేయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ఎలా నిర్వహిస్తారని, ఇది ప్రభుత్వ కార్యక్రమమా, వైకాపా కార్యక్రమమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు తెదేపా నేతలు ఫిర్యాదు చేయనున్నారు.

## శంఖారావంకు కదిలిరండి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పార్టీ కార్యాలయంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు ఆధ్వర్యంలో శంఖా రావంకదలిరండి తెలుగుదేశం కార్యకర్తలారా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రారంభించిన శంఖారావం కార్యక్రమం అన్ని బూతులలో రిజిస్ట్రేషన్స్ మొదలుపెట్టి,అన్ని బూతులలో విజయవంతంగా పూర్తి చేయవలసిందిగా కోరారు. ఇది ఎన్నికల సమయం బాబు సూపర్ సిక్స్ - పథకాల వివరాలు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు తీసుకెళ్ళాలని తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ క్యాలెండరు ఇచ్చి వారికి చంద్రన్న ప్రభుత్వం వస్తే వచ్చే మరింత సంక్షేమాన్ని తెలియజేయాలని కోరారు. శంఖారావానికి సంబంధించిన క్యాలెండర్లు, ఇతర సామాగ్రి అన్ని గ్రామాల వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పాటిబండ్ల అజయ్ కుమార్, దేవభక్తుని ప్రసాద్, చింతల శ్రీను, మండవ గోపి చంద్, నవులూరు శివకృష్ణ, పారా నరసింహా రావు, పునూరి సుబ్బారావు, మల్లిపెద్ది బాలకృష్ణ, సుద్దపల్లి అనిల్, కొణిజేటి శివ కుమార్, రావి నరసింహా రావు, ఐటీడీపీ నాగరాజు, చెరుకూరి శ్రీనివాసరావు, కాకర్ల వాసు, ముచ్చు సుబ్బారావు, ముచ్చు హనుమంతరావు, ఐటీడీపీ బత్తుల వాసు, బోడపాటి రామకృష్ణ, పోకూరు శ్రీను, కడియాల రఘు బాబు, చింతల సాయి కృష్ణ, చింతల రాంబాబు, వేణు రాజు, అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్‌ను కలిసిన బిల్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెలగపూడి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్‌ను రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య కలిశారు. ఒంగోలు నగరంలో అంబేద్కర్ ఆడిటోరియం మంజూరుకు జీవో ఇవ్వవల్సిందిగా కోరారు. ఇటీవల కాలంలో ఒంగోలు వచ్చిన సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల బరి తెగింపులో... చంద్రగిరి ముఠా! ఒంగోలు బ్యాచ్!

**మొదటి పేజీ తరువాయి** ఎన్నికల సంఘం ఆదేశించే అవకాశాలు న్నాయి. కానీ వాలంటీర్లను వైకాపా వదులుకోకుండా వారి నుంచి సమాచారం సేకరించుకునేందుకు వారిని తమవైపు ఉంచుకునేలా బహుమతులు, కుక్కర్లు, చీరలు, నగదు, నజరానాలతో ప్రసన్నం చేసుకునేందుకు సిద్ధం చేశారు. ఇప్పటికే మార్కాపురం, గిద్దలూరు, ఒంగోలు, కొండపితో పాటు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో అధికార పార్టీ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతోంది. అక్రమ మార్గాలలో సంపాదించిన సంపాదనను ఎన్నికల్లో వక్రమార్గంలో వినియోగిస్తున్నారు.

**చెవిరెడ్డి, బాలినేని తీరుపై క్యాడర్‌లో అసంతృప్తి**

చంద్రగిరి ముఠా, ఒంగోలు బ్యాచ్ వైకాపాను నమ్ముకున్న పార్టీ క్యాడర్‌ను కాకుండా జీతగాళ్లను రంగంలోకి దించి కార్యకలాపాలు చేయిస్తుండం వైకాపా ద్వితీయశ్రేణి నాయకులు, స్థానిక నాయకులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. క్షేత్రస్థాయిలో తాము పనిచేస్తుంటే నాయకులు వాలంటీర్ల గొప్ప అనే విధంగా చూడటం ఏమిటని, వారికి ప్రత్యేకంగా బహుమతులతో ప్రసన్నం చేసుకోవడంపై చర్చ జరుగుతుంది. పోలింగ్ రోజున వాలంటీర్లు వచ్చి ఓట్లు వేయిస్తారా అని చెవిరెడ్డి, బాలినేని వర్గీయులను ప్రశ్నిస్తున్నారు.

**ఏం జరగనట్టుగా ఎన్నికల అధికారులు**

సార్వత్రిక ఎన్నికలకు మరో వారం రోజుల్లో కోడ్ అమలులోకి రానున్న తరుణంలో ఇప్పటినుంచే ఒంగోలు పార్లమెంట్, ఒంగోలు నియోజక వర్గంలో చెవిరెడ్డి, బాలినేని అక్రమాలకు తెరలేపారని స్పష్టంగా తెలు స్తున్నా ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన జిల్లా ఎన్నిల అధికారులు అసలు ఏమీ జరగడం లేదనే భావనతో ఉండటాన్ని ప్రజలు విమర్శిస్తు న్నారు. భారీగా ఓటర్లను, వాలంటీర్లను ప్రలోభపెట్టేందుకు చీరలు, కుక్కర్లు, నగదు, పంపిణీ జరుగుతున్నా అడ్డుకునే వ్యవస్థ ప్రకాశం జిల్లాలో కనుమరుగైందనే చెప్పారు. ఇప్పటికే జిల్లాలో జరుగుతున్న ఓటర్ల ప్రలోభాలు, వాలంటీర్లకు వందనాల పేరిట చేస్తున్న బహుమతుల ఎరపై ప్రజాస్వామ్యవాదులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి.

**ఓటమి భయంతోనే బాలినేని: టిడిపి**

ఒంగోలు నియోజకవర్గంలో వాలంటీర్ వ్యవస్థను ఎన్నికల కోసం వాడుకుంటున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డిపై చర్యలు తీసుకోవా లని తెలుగుదేశంపార్టీ నాయకులు కోరుతున్నారు. నియోజకవర్గంలో ఉన్న 1700 మంది వాలంటీర్‌లకు డబ్బులు, గిఫ్టులు ఇచ్చి ఎన్నికల్లో తన కోసం తిరగాలని, గెలిస్తే మరింత డబ్బులు ఇస్తానని వాలంటీర్ వ్యవస్థను బాలినేని వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అలాగే ఎన్నికల కోడ్ వచ్చాక వాలంటీర్ వ్యవస్థను ప్రజలకు దూరం పెట్టాలని ఎన్నికల అధికారులను కోరుతున్నారు.

## 6న సీఎం జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన



**మొదటి పేజీ తరువాయి** అనంతరం పైలాన్ ప్రదేశాన్ని పరిశీలించి ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం టన్నెల్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 6న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేందుకు దోర్నాల మండలం, కొత్తూరు గ్రామం వద్ద నున్న ప్రాజెక్టు ప్రదేశంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారని, ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించి ఎటు వంటి చిన్నచిన్న పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శాఖల వారీగా కేటాయించిన ఏర్పాట్లుపై అధికారులతో సమీక్షించారు. జిల్లా ఎస్పీ పి. పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్, పార్కింగ్, టన్నెల్ ప్రదేశంలో బ్యారికేడింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. బందోబస్తు ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ జాలిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ప్రాజెక్ ఎస్.ఈ అబూత్ అలీం, జడ్పీ సీఈవో జాలిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, సిపిఓ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, సిపిడిసిఎల్ ఎస్ఈ సత్యనారాయణ, డిసిహెచ్ఎస్ ఎస్.ఎన్. మూర్తి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీ భాష మార్చుకో బాలినేని

ఏకవచనంతో పిలవడం మానుకో

ప్రజల కోసం రాజకీయాలు చేద్దాం, ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

హైదరాబాద్‌లో నువ్వుంటే ఒంగోలు ఎలా అభివృద్ధి చెందుతోంది?

మళ్లీ మోసగించేందుకు ప్రజలకు తాయిలాలు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్

17వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నీ భాష మార్చుకో బాలినేని, ఏక వచనంతో పిలవడం మానుకో, ప్రజల కోసం రాజకీయాలు చేద్దాం, ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం అంటూ బాలినేనిపై మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఫైర్ అయ్యారు. అవినీతి సొమ్ముతో ఏమైనా చేస్తావు, ఎన్ని చేసినా తండ్రి, కొడులను ఒంగోలు ప్రజలు నమ్మరని హెచ్చరించారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ -భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని 17వ డివిజన్‌లోని రాంనగర్ 10వ లైను వద్ద నుండి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వచ్చిన మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో పాటు ఒంగోలు సర్వనాశనం అయ్యిందన్నారు. బాలినేని హయాంలో ఒంగోలులో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఉంటే ఒంగోలు ఎలా అభివృద్ధి చెందుతోందని ప్రశ్నించారు. అవినీతి సొమ్ముతో మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు మొదలు పెట్టారు. నీ అవినీతి సొమ్ముతో ఇంటికో కారు ఇవ్వు, అంతే కానీ నాపై వ్యక్తగత విమర్శలు సరికాదని హెచ్చరించారు. టిడ్కో గృహాలు విలువ, జగనన్న ఇండ్ల స్థలాలు విలువ నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. నువ్వు ఎన్ని జిమ్ముకులు చేసినా ప్రజల నీకు గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ప్రజలు కూడా ఆలోచన చేయాలి, అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ జగన్ వస్తే మనం ఏపీలో ఉండలేమని, రాష్ట్రం వదిలిపెట్టి వెళ్లాల్సిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు,కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, టీవీ శ్రీరాంమూర్తి, రాచగుండ్ల వెంకట్రావు, 17వ డివిజన్ అధ్యక్షులు సున్నిబోయిన జాలయ్య, అన్నం అంజమ్మ,బడే ఆదిత్య, పశుపులేటి అనిల్,చాలాసాని పవన్ కుమార్, కొక్కిరాల యస్వంత్, సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఉగ్ర ఆదేశాల మేరకు మండలంలోని హుస్సేన్ పురం గ్రామం లో టీడీపీ అమలు చేయబోయే మ్యానిఫెస్టో ఏగురించి ప్రజలకి వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో మన అభ్యర్థి డా.ఉగ్రకి ఓటు వేసి మద్దతుగా నిలవాలని ప్రజలకు కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఆ పంచాయతీ పార్టీ అధ్యక్షులు మత్తుముల మహేష్ రెడ్డి, నాయకులు తమ్మినేని పెద్దిరెడ్డి, రాచమళ్ళ రమణారెడ్డి, బూత్‌ఇంచార్జి కోలా నరేష్, వెంగయ్య మహిళాలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు స్పందనకు 71 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 71 ఫిర్యాదులు అందాయి. అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్‌రావు, పోలీసు అధికారులు ప్రజల అర్జీలను స్వీకరి ంచారు. జిల్లాలో పలు అర్జీదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారు లను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యం. కిషోర్ బాబు, దిశ డిఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసరావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌బీకేల వద్ద పంట నమోదు జాబితా ప్రదర్శన



నగరం, మేజర్‌న్యూస్ : రైతు భరోసా కేంద్రాల్లో సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు రైతుల పరిశీలన నిమిత్తం పంట నమోదు జాబితాను ప్రదర్శించామని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు చెప్పారు. సోమవారం మండలంలోని నగరం, ధూళిపూడి, అద్దంకి వారిపాలెం ఆర్‌బీకేల వద్ద పంట నమోదు వివరాల జాబితా ప్రదర్శించి అనంతరం రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు తమ పేర్లలో ఏవైనా పొరపాట్లుంటే ఈ నెల 5వ తేదీలోపు ఆయా ఆర్‌బీకేలలో వున్న వ్యవసాయ సహాయకుల దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని సవరించి నూతన జాబితా పొందుపర్చుతామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు ఇంకొల్లు రామకృష్ణ, కురగంటి హేమామృతం, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె. నాగవీరవరప్రసాద్, కె. భూదేవి, కె. వంశీకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం చలివేంద్రం ప్రారంభం



మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు బొచ్చు వెంకట్రెడ్డి ధర్మపత్ని మల్లమ్మ,జ్ఞాపకార్థంతో వీరి కుమారుడు బొచ్చు వీరారెడ్డి సుస్మిత సహకారంతో మార్కాపురం సెంటర్లోని గడియార సంఘం దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో పేదల దాహం తీర్చే ఈ గొప్ప కార్యక్రమానికి సహకరించిన బొచ్చు వీరారెడ్డిని అభినందించారు.ముఖ్యఅతిథిగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అయినటువంటి అబ్దుల్ రెహమాన్ నాల్గవ వార్డు కౌన్సిలర్ చెప్పండి కనకదుర్గ 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డ భాగ్యలక్ష్మి జెడ్పీహెచ్ హై స్కూల్ హెడ్మాస్టర్ మొనగాల చంద్రశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, రెడ్డి సంఘం మహిళా నాయకురాలు కంది ప్రమీలా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి, గౌరవ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి,కార్యదర్శి బట్టగిరి శివారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి , గుంటక భాస్కర్ రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన విధించాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవ ప్రతీక,ప్రభుత్వ కార్య కలాపాలకు ప్రధాన వేదిక గా ఉన్న ఆంధ్రప్రదేశ్ సచివాలయంను రూ 370 కోట్ల కు తాకట్టు పెట్టడం అంటే రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడంతో సమానమని కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు సిఎం జగన్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర బడ్జెట్ రూ 2.86 లక్షల కోట్లు ఉండగా,కేవలం రూ 370 కోట్ల రూపాయలకు తాకట్టు పెట్టిన జగన్ ప్రభుత్వం ను వెంటనే రద్దు చేసి,రాష్ట్రపతి పాలన విధించాలని ప్రధాని మోడీ,రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కు వ్రాసిన లేఖలో శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.విశాఖపట్నం జిల్లా లో ప్రభుత్వం ఆస్తులు తాకట్టు పెట్టి రూ 25 వేల కోట్లు,లిక్కర్ వ్యాపారం నుంచి రూ 48 వేలకోట్లు అప్పులు తీసుకొని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని విమర్శించారు.10 సంవత్సరాల నుండి బెయిల్ మీద ఉండి రాష్ట్రంలో అవినీతి,రాజ్యాంగ ఉల్లంఘన లకు,అక్రమాలకు పాల్పడుతున్న జగన్ ను వెంటనే అరెస్ట్ చేయాలని శ్రీనివాసరావు కోరారు.365 రోజుల్లో 340 రోజులు అప్పులు లేకుండా పూట గడవని దుస్థితి కి రాష్ట్రాన్ని తీసుకు వచ్చాడని కంట్రోలర్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొనడం సిగ్గుచేటన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు రూపం జిల్లా ఎస్పీ : అర్జీ దారులు



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన కార్యక్రమానికి వచ్చిన వికలాంగురాలి వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్ళి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా విచారణ చేసి ఆమె సమస్యను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమం వచ్చిన ప్రజల యొక్క సమస్యల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. చీరాల మండలం, పిట్టు వారి పాలెం గ్రామానికి చెందిన పిట్టు మల్లేశ్వరి పుట్టుకుతోనే వికలాంగురాలు, తల్లిదండ్రులు చనిపోవడంతో ప్రభుత్వం ఇచ్చే పింఛనుపై ఆధారపడి జీవనం సాగిస్తుంది. ఆమె తన సమస్యను జిల్లా ఎస్పీ కి విన్నవించుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి విచ్చేసినారు. వికలాంగురాలు అవ్వడం వలన ఆమె పడుతున్న ఇబ్బందిని తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా ఆమె వద్దకు వెళ్ళి ఆప్యాయంగా పలకరించి, ఆమె సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి వేగవంతంగా చట్టపరిధిలో విచారణ జరిపి ఆమె సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో వచ్చు ఫిర్యాదులను అధిక ప్రాధాన్యతతో, నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థికపరమైన అంశాలు, ఇతర సమస్యలతో మొత్తం 56 మంది ఫిర్యాదు దారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించు కున్నారు. స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల అమలు చేయాలని వివోఏ ల ధర్నా



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వివోఏ లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద బాపట్ల జిల్లా వెలుగు యానిమేటర్స్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి మాట్లాడుతూ జనవరి 30, 31 తేదీల్లో విజయవాడలో సర్ఫ్ సీఈవో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మూడు సంవత్సరాల కాల పరిమిత జీవోను రద్దు చేయాలని ,10 లక్షల రూపాయల ప్రమాద భీమా ఇవ్వాలని, వివోఏలకు గుర్తింపు కార్డులు యూనిఫాం ఇవ్వాలని, గ్రామ సమైక్యల ద్వారా రెండు వేల రూపాయలు జీతం అమలను జిల్లాలో అన్ని మండలాల్లో అమలు చేయాలని, టార్గెట్లు నిర్ణయించి బలవంతంగా గేదెలు ,కుట్టు మిషన్లు వివిధ పరికరాల వివో ఎ లా ద్వారా అమ్మకాన్ని వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ సర్ఫ్ సీఈఓ ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో హామీలు గాలి ముటలు అయ్యాయని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని వివో ఎ లకు ఇచ్చిన హామీ లను నెరవేరుస్తూ జీవోలు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు టి పుణ్య లక్ష్మి , వై జ్యోతి కృష్ణకుమారి, పద్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెమొరాండాన్ని స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. జెసి మాట్లాడుతూ త్వరలో జిల్లాలో ఉన్న సమస్యలపై చర్చించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# మరువలేని నేత బొల్లా మాల్యాద్రి చౌదరి



పామూరు, మేజర్‌న్యూస్: రాజకీయాలలో తనకంటూ ఒక స్థానం ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల ఆశా కిరణం సామాన్యుల గొంతుగా పిలువబడే బొల్లా మాల్యాద్రి చౌదరి (బిఎంసి) అని టిడిపి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మహాలక్ష్మి పాల కేంద్రం ఆవరణంలో బిఎంసి ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బిఎంసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ బొల్లా మాల్యాద్రి చౌదరి ఆకస్మికంగా మృతి చెంది ఏడాది అయినా ఇంకా జనం గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. బిఎంసి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని వారి కుటుంబ కుటుంబ సభ్యుడిగా ఎల్ల వేళలా అండగా ఉంటానన్నారు. మరువలేని నేతను మరో సారి స్మరించుకునేందుకు అభిమానులు వర్ధంతి కార్యక్రమానికి తరలివచ్చారు. కుటుంబ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఇరిగినేని రవి, కోటపాటి జనార్ధన రావు, గుర్రం వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఉప్పుగండ్ల రమేష్, వేమూరి రామయ్య, గుంటుపల్లి దశరథ రాములు,సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకట్ చౌదరి, మన్నం రమణయ్య, షేక్ గౌస్ బాషా, డోలా శేషాద్రి, మార్నేని రామకృష్ణ, దయండే శివశంకర్, ఆరెకొండ హరిప్రసాద్, ఉప్పలపాటి హరిబాబు, డివి మనోహర్, పోకా వినోద్, గుత్తి మహేష్, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొని బీఎంసీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# మున్సిపాలిటీలో నీటి సమస్యను పరిష్కరించాలి: ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో నెలకొన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నీటి సమస్యను పరిష్కరించాలని మునిసిపల్ కార్యాలయం వద్ద ప్లకార్డులు పట్టుకొని బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని టీడీపీ శ్రేణులతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ అసలే వేసవి కాలం కనిగిరిలో గత వారం రోజులుగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలచిపోయినా అధికారులు, పాలకవర్గం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ట్యాంకర్ 400 రూపాయలు పెట్టి కొనుగోలు చేయలేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .వెంటనే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని కోరారు. అనంతరం కమీషనర్ టీవి రంగారావుకు వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు, సిహెచ్ తిరుపాలు, బుల్లా బాలబాబు, రోషన్ సంధాని, షేక్ అహ్మద్, రిజ్వాన్, వాజిదా, అరుణ, తులసి, పార్వతి, దొరసాని, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పలు వ్యాధులతో చికిత్స పొందే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని వైఎస్‌ఆర్సిపి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. కనిగిరి నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన దాదాపు పది లక్షల పైన చెక్కులను సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాల యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యానికి దూరం కాకూడదని రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టా రన్నారు. నేడు ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆ పథకాన్ని మరింత చేరువ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కనిగిరి పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి ఎంపీపీ దంతలూరి ప్రకాశం, జడ్పిటీసి మడతల కస్తూరి రెడ్డి, సిరుపా గోవర్ధన్ రెడ్డి, మాణిక్యాలరావు, మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపు జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ గా చింతల



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గ కాపు జేఏసీ యువజన కన్వీనర్ గా వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వ రరావును నియమిస్తూ,రాష్ట్ర జేఏసీ చైర్మ న్ అమ్మ శ్రీనివాస్ నాయుడు నుంచి నియామక ఉత్తర్వులు సోమవారం నాడు అందాయి.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు,చైర్మన్కు కృతజ్ఞతలు తెలుపుతూ,కాపు సంఘం బలోపేతానికి తన సాయ శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు నియామకం పట్ల మార్కండేయులు, తోట వెంకట సుబ్బారావు,గాజుల సాంబశివరావు,శ్రీనివాసరావు, మల్లేశ్వరరా వు, సుబ్బారావులు అభినందనలు తెలిపారు.

## వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాననడం హాస్యాస్పదం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్‌లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అడ్డుకుంటామంటూ విలేకరులకు తెలిపారు. ప్రాజెక్టు పనులు పూర్తే కాకుండా, ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం ఇవ్వకుండా వచ్చి ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకే కేవలం ఈ ప్రారంభోత్సవం చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మీదేవి, ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు కామేష్,ఏవి సుబ్బారావు పాల్గొన్నారు.

## తాగునీరు అందించాలని ఆర్డీవోకి వినతి



రేపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో త్రాగునీరు లేక ప్రజలు పశువులు పలు ఇబ్బందులు పడుతున్నారని కమతం శివ సుబ్రహ్మణ్యం రెవిన్యూ డివిజన్ అధికారి హేలా షారోన్ కు వినతి పత్రం అందించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో దిగు ప్రాంత గ్రామాల ప్రజలు కలిసి ఆర్డీవోకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా కమతం శివ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని తీర ప్రాంత గ్రామాలకు మంచినీరు విడుదల చేయాలని కోరారు. కాలువల నుండి నీరు విడుదల కాక వర్ష బావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో సుమారు సగానికి పైగా గ్రామాలు నీటి సమస్యతో అల్లాడుతున్నారని తెలిపారు. తాగునీటి కోసం పనులు వదిలిపెట్టుకుని కాపలా కాయాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం త్రాగునీటి ఎద్దటికి తోడు ఎండలు మండుతుండటంతో పశువులకు తాగేందుకు నీటికీ పడరాని పాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి తీర ప్రాంతంలో దిగు గ్రామాలకు త్రాగునీరు అందించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీర ప్రాంత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## స్పందన అర్జీదారులకు అల్పాహారం



బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన అర్జీదారులకు అల్పాహారం అందించే సేవలకు రెడ్ క్రాస్ నర్సింగ్ స్కూల్ పూర్వ విద్యార్థినులు తలమల నాగమణి, డి.ప్రేమ కుమా రి, టి. రజనీకుమారి , వై ధనలక్ష్మి ల సహకారం తో 250 మందికి ఆహార పొట్లాలు, మంచినీరు ఏర్పాటు చే యటమైంది. దూర ప్రాంతాలకు చెందిన వారు రెడ్ క్రాస్ సేవలకు అభినందించారు. ఛైర్మన్ నారాయణ భ ట్టు, ట్రెజరర్ ప్రసాదరెడ్డి, డివి రమణ బాబు, గోపీ కృష్ణ పాల్గొన్నారు.

# బ్రిడ్జి, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో 50 లక్షల రూపాయలతో పలు వార్డుల్లో పలు రకాల అభివృద్ధి పనులకు గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు సోమవారం శంకుస్థాపనలు చేశారు. మార్కాపురం పట్టణంలోని 9వ వార్డులో గల గుండ్లకమ్మ కెనాల్‌పై 30 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 19వ వార్డులో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న డ్రైనేజ్ కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 22వ వార్డులో 10 లక్షలతో రూపాయలతో డ్రైనేజ్ కాలువ, మెటల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అన్నా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన అందిస్తున్న మన ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి మన మందరం అండగా ఉండాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ఆదేశాల మేరకు మార్కాపురం నుండి పోటీచేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీ తో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముందుగా ఆయా వార్డ్ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.మున్సిపల్ చైర్మన్ బాల మురళి కృష్ణ, తొమ్మిదో వార్డు మొగల్ సిరాజ్ బెగ్ కౌన్సిలర్, మార్కా పురం చెన్నకేశవ స్వామి టెంపుల్ ధర్మకర్త హరి హర రావు, మాజీ వైస్ చైర్మన్ ఖుర్షద్ అహ్మద్ నాలుగో వార్డు కౌన్సిలర్ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు నెంబర్ చం పటి కనకదుర్గ మార్కాపురం మున్సిపల్ కోఆప్షన్ వన జాక్షి, ఇమ్రాన్ యూత్ ఫోర్స ప్రజాప్రతినిధులు, అధి కారులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్త లు, వైయస్ఆర్సీపీ సోషల్ మీడియాసభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకుంటూ.. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ..



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సార్వత్రికఎన్నికలలో గెలుపే లక్ష్యంగా శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు మండల నాయకులు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడుఓగిబోయిన వెంకట్ యాదవ్, టిడిపి మండల పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ మండలంలోని బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాలలో ముందుకు దూసుకు వెళ్తున్నారు. దీనిలో భాగంగా మండలంలోని పల్లపట్ల పంచాయతీ పరిధిలో రెండవ రోజైనా సోమవారం సింక పాలెం, కొప్పూరి వారి పాలెం, గ్రామాలలో పర్యటించి టిడిపి జనసేన కూటమితో ఏర్పాటుచేసిన మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాలలో ప్రజల మద్దతును కూడగట్టుకుంటూ వీరుప్రజాదరణ పొందుతున్నారు. ఈ సందర్భంగా వెంకట్ యాదవ్, నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పరిపాలన అందించే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పటికీ ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాదు రేపల్లె నియోజక వర్గంలో పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాడని వారు తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో చంద్రబాబుని నియోజకవర్గంలో అనగాని సత్య ప్రసాద్ కు అత్యంత మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి మోహన్ రావు, మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, నాయుడు గోపి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దున్న సంగీతరావు, మరకా ముసలయ్య, రాజేష్ ఖన్నా, ఓగిబోయిన రామకృష్ణ, ఓగిబోయిన వెంకట రమణారావు, అట్లా శ్రీమన్నారాయణ, బేతపూడి సుధాకర్, దబ్బకూటి శివరామకృష్ణ, షేక్ సిరాజ్, ఎక్స్ వార్డు నెంబర్ షేక్ బాజీ, రబ్బాని, జిలాని ,వెంకట్రావు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండపికి కలగా మిగిలిన కనిగిరి బస్సు సర్వీసు



కొండపి, మేజర్‌న్యూస్: దశాబ్ద కాలంపై నుంచి కొండపి నుంచి కనిగిరి వెళ్లే బస్సు సర్వీస్‌లు కలగానే మిగిలి పోయాయి. 2004కి ముందు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి దామచర్ల ఆంజనేయులు పుణ్యంతో కనిగిరి - కొండపి బస్సు నడిచింది. ఆయనతో పాటే ఆ సర్వీస్ ఆగిపోయింది. 2 దశాబ్దాలు గడుస్తున్న ప్రయాణికుల వెసులు బాటు గురించి పాలకులు పట్టించు కోలేదు. ఎమ్మెల్యే స్వామి గత ప్రభుత్వంలో ఆర్టీసి అధికారులతో పోరాడి పశ్చిమ ప్రాంతం నుంచి కొన్ని బస్సులు నడిపించగలిగారు. ప్రస్తుతం ఆ ఊసే కరువైంది. అదేవిదంగా మర్రిపూడి మండలం లోని పలు గ్రామాలకు బస్సు సర్వీస్‌లు నేటికీ లేవు. అటువంటి గ్రామాలను కలుపుతూ బస్సు లు నడపాలని ప్రయాణికులు తెలిపారు. అంతేకాక ఇటీవల నూతన జిల్లాల ఏర్పాటులో కొండపి నియోజకవర్గంలోని పశ్చిమ మండలాలకు కనిగిరి రెవిన్యూ డివిజన్‌గా అవతరించిన తరువాత ఈ ప్రాంత ప్రజల ప్రయాణ కష్టాలు మరింత పెరిగాయి. అంతేకాక కొండపి కనిగిరి డిఎస్పీ పరిధిలోకి వెళ్ళింది. ఇలా పలు అవసరాలకు, పామూరు లాంటి పట్టణాలకు వెళ్లేందుకు ఈ మార్గం దగ్గరగా ఉంటుంది. అంతేకాక ఉద్యగులు, ప్రయాణికుల సౌకర్యార్థం. కనిగిరి నుంచి కొండపికి బస్సులు నడపాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మద్యపాన నిషేధం చేస్తామని 2019లో ప్రజలకు హామీ ఇచ్చి వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్య నిషేధం దశలవారీగా తగ్గిస్తూ ఐదేళ్లలో పూర్తిగా మద్యపాన రహిత రాష్ట్రంగా చేస్తామని ప్రజలను నమ్మబలికింది. అలాగే బెల్టు షాపులపై వెను వెంటనే నిషేధం, మద్యం షాపులను 33% మీద తగ్గించింది. దీంతో ప్రజలు సంతోషపడుతున్న సమయంలో మళ్లీ బెల్ట్ షాపులు సాఫిగా నడిచేలా చేసి తూట్లు పొడిచింది. మద్యం రేట్లు పెంచితే ప్రజలు తాగడం తగ్గిస్తారని ప్రజలను నమ్మబలికి మద్యం రేట్లను భారీగా పెంచింది. దానికి తోడు ఎక్సైజ్ శాఖకు టార్గెట్లు విధిస్తూ మద్యం అమ్మకాలను పెంచి 100 రెట్లు పెరిగేలా చేశారు. ఒక్క 2014- 19 సంవత్సరాల నడుమ రాష్ట్ర ప్రభుత్వ మద్య ఆదాయం 75,284 కోట్లు ఉండగా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో సంవత్సరానికి 30 కోట్ల మేర ఆదాయం వస్తుంది. ఇందులో కూడా చాలా వరకు నగదు అమ్మకాలు జరిపి ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రధాన ఆదాయ వనరుగా మద్యాన్ని చేయడంపై యంపిజే తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రస్తుతం మద్య హామ్మారి వల్లనే హత్యలు, మానభంగాలు, యాక్సిడెంట్లు, సంసారాలు అస్థవ్యస్థం, అనేక అసంఘిక కార్యక్రమాలు జరుగుతూ, ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని చాలా నివేదికలు తెలుపుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పూర్తి మద్యపాన నిషేధాన్ని అమలు చెయ్యాలని ఎంపిజే రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మార్కాపురం శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో యంపిజే మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అద్యక్షులు షేక్ ఖాశిం, పట్టణ కార్యవర్గ సభ్యుడు షేక్ యండి అబ్బాస్ తదితరులు సబ్ కలెక్టర్ ఆఫీసులో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

## ప్రతి విద్యార్థి మనస్తత్వాన్ని అభివృద్ధి చేస్తే దేశాభివృద్ధికి పునాది : డీఈవో కే నారాయణ రావు



బాపట్ల, మేజర్‌న్యూస్ వ్యవస్థాపక మనస్తత్వం పెంపొందించుకోవడం వలన పారిశ్రామికవేత్తగా ఎదగవచ్చునని బాపట్ల జిల్లా విద్యా శాఖా అధికారి కె నారాయణ రావు అన్నారు.పట్టణంలోని ఏబీఎం ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఎంటర్ ప్రన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ( ఈ ఎం డి పీ) జిల్లాస్థాయి ప్రాజెక్టు ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులు వ్యవస్థాపక ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. సరైన నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఉపాధి కల్పించే స్థాయికి చేరవచ్చు అన్నారు. పాఠశాల విద్యాశాఖ, ఈ ఎం డి పి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 11 పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఈ ఎక్స్ పోలో ప్రదర్శించారు. అందులో నుండి రెండు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. జె పంగులూరు మండలం బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మీ దివ్య షేక్ సమీరా రూపొందించిన ప్రొడక్షన్ ఆఫ్ మోడరన్ కీ చైన్స్ అండ్ డాలర్స్ మొదటి బహుమతి పురస్కారం అందుకోగా, ఇంకొల్లు లోని ఎన్. ఆర్. వీ .ఎస్. ఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన జి శృతి , వై ఇందిరా రూపొందించిన మొరింగాకారం (మునగాకు కారం) ప్రాజెక్టు ద్వితీయ బహుమతిని గెల్చుకుంది.ఈ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక అయ్యాయనీ ఈ విద్యార్థులు ఈనెల ఆరవ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనకు హాజరు కావాలని జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ సూచించారు. జిల్లా స్థాయి విజేతలకు మెమెంటోలు , సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. న్యాయ నిర్ణేతగా విశ్రాంత ప్రిన్సిపాల్ కే.వి. రామ గోపాల శర్మ వ్యవహరించగా బాపట్ల ఉప విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు , బాపట్ల ఎంఈఓ డి ప్రసాదరావు,ఈ ఎం డి పి జిల్లా మేనేజర్ జె .భానుకిరణ్, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, జిల్లా కౌశల్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి , సికిందర్ మీర్జాన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 'జయహెూ బీసీ' సభను విజయవంతం చేయండి

## - ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లాలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఈనెల 5వ తేదీ మంగళవారం నిర్వహించనున్న జయహెూ బిసి మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.



వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారని, బీసీల సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బీసీ డిక్లరేషన్ ను బిసి బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ ప్రకటించనుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహం మోసాల భారీ నుండి కోలుకొని పూర్వ వైభవం పొందేలా అన్ని రంగాల్లో బీసీలు దూసుకుపోయేలా తెలుగుదేశం పార్టీ ప్రోత్సహించనుందన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న జయహెూ బిసి భారీ బహిరంగ సభకు అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదం

## - యారవ శ్రీను ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల



ప్రాంతం సమీపంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉందని ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక స్తోమత కలిగిన దాతలు విరివిగా చలివేంద్రాలను ప్రారంభించాలన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, కావేరి రసూల్, ఆరెకొండ హరిప్రసాద్, షేక్. గౌస్ బాషా, రహీముల్లా, దేవరపు మాల్యాద్రి, చిన్న హజరత్ పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి

లింగసముద్రం, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామానికి విచ్చేసిన బుర్ర మధుసూదన్ యాదవ్ కు లింగసముద్రం మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీగా బయలుదేరి వేముల అంజయ్య కళ్యాణ మండ పంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమంలో బుర్ర మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకి తోడుగా,



అందుబాటులో ఉంటానని ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషిచేసి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలన్నారు. 2024లో జగన్మోహన్ రెడ్డిని మరలా సీఎం చేయాలని కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఎంతో ఉందనిఅన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పెన్నా కృష్ణయ్య, వైకాపా కన్వీనర్ తిరుపతిరెడ్డి, కందుకూరుపట్టణ వైకాపా అధ్యక్షులు షేక్ రఫీ, నాయకులు షేక్ షఫీ, బట్టరుశెట్టి రాఘవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జయహెూ బీసీ సదస్సుకు తరలిరండి

కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జరగబోయే జయహెూ బిసి బహిరంగ సభకు, బీసీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ఇతర నాయకులు పిలుపునిచ్చారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో జయహెూ పిసి బహిరంగసభను విజయవంతం చేసేందుకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ నేతలు సోమవారం సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా స్థలంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయహెూ బీసీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల బీసీ ల కోసం బీసీ డిక్లరేషన్, బీసి లకు ప్రత్యేక రక్షణ చట్టం, ఇతర విషయాలపై ప్రకటన చేస్తారని చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మేలు జరిగిందని తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేశారేగాని,



వాటి వల్ల ఏమాత్రం ఉపయోగం లేదని, బీసీలంతా ఈ విషయాన్ని గ్రహించాలని నాయకులు సూచించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి బీసీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, బీసీ నాయకులు మహర్షి శ్రీను, గుమ్మ శివ, పోలుబోయిన శీను, మధిర మధు, రమణయ్య, ముచ్చు ఓంకార్, పాకల మల్లికార్జున, పాకల మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కొత్తకోట మాలాద్రి, ముట్టే రామారావు, బాబు, పసుపులేటి నరేష్ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలపై అసత్యప్రచారాలు వద్దు

## - టిడిపిలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత

## - సౌజన్యకు మద్దతు పలికిన వాసవినగర్ మహిళలు

## - ఆర్యవైశ్యులకు రాజకీయంగాసముచిత స్థానం ఇచ్చింది టిడిపినే: ఇంటూరి సౌజన్య



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో అసత్య ప్రచారాలను నమ్మవద్దని, తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమదృష్టితో ప్రాధాన్యత ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు శంఖారావం కార్యక్రమంలో భాగంగా, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని వాసవి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనగా వాసవి నగర్ మహిళలు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని సౌజన్య అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల చట్టాలు, పన్నుల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టిందని తెలిపారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు, ఊరూరా అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి ఇంటూరి



నాగేశ్వరరావు గారు పోటీ చేస్తారని, ఆయనకు మద్దతు ఇవ్వాలని సౌజన్య కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు మహిళా నాయకులు, పట్టణ మహిళా కమిటీ నాయకులు మరియు కొత్తూరు వెంకట సుధాకర్, కోటా కిషోర్, పోకూరి వెంకటేశ్వర్లు, దర్శి ఉమామహేశ్వరరావు, ముచ్చెళ్ళ ఉమామహేశ్వరరావు, పబ్బిశెట్టి రాజా, కంకణాల వెంకటేశ్వర్లు, మురారి శెట్టి సుధీర్, మురారి శెట్టి బాలాజీ, మోదడుగు శ్రీను, వేముల సుధాకర్, మురారిశెట్టి చిన్నికృష్ణ బొమ్మిశెట్టి శ్రీనివాసులు ఇతర నాయకులు పాల్గొన్నారు..



# జగనన్నను మళ్ళీ సీఎం చేసుకుందాం

## - జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డి

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రజలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మళ్ళీ జగనన్నను సీఎం చేసుకోవాలని జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్చార్జ్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. దొనకొండ మండలంలోని మల్లంపేట గ్రామంలో ఆదివారం రాత్రి మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను 100కు 100శాతం అమలుపరిచిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. జగనన్న పరిపాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు బూచేపల్లి కుటుంబాన్ని ఎంతగానో ఆదరిస్తున్న మల్లంపేట గ్రామ ప్రజలకు నేను ఎప్పుడు రుణపడి ఉంటానని రానున్న ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కాప రమణారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి కాలూరి అజయ్ రమణ, వెన్నపూస చెంచిరెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య, షేక్ గఫార్, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి ఆదిమూలపు

జరుగుమల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి న నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ఒంగోలు శాసన సభ్యులు తనయుడు బాలినేని ఫణిత రెడ్డి పాల్గొన్నారు. చింతల పాలెంలో నూతన నిర్మించిన సచివాలయం భవనం ఆర్బికే సెంటర్ హెల్త్ సెంటర్ లను మంత్ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు చేతుల



మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆ గ్రామ ఒంగోలు నగర మహిళా విభాగ అధ్యక్షురాలు పళ్ళ అనురాధ మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మండల వైసిపి ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రారంభోత్సవం మండల వైసీపీ నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. జరుగుమల్లి సర్పంచ్ కె.పున్నారావు, సింగరాయకొండ మండలం వైసిపి నాయకులు శీలం రాము, కె.హనుమంతరావు, మూలగండపాడు మాజీ సర్పంచ్ చుక్క కిరణ్ కుమార్, చిలుకూరు పాడు వైసీపీ నాయకుడు పాలడుగు జగదీష్, పాడిబండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మన తెలుగుదేశం ముందస్తు ప్రచారం



కంభం, మేజర్న్యూస్: మండలంలోని జంగంగుంట్ల గ్రామంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముత్తుమూల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జంగంగుట్ల గ్రామంలో ఇంటి ఇంటికి మన తెలుగుదేశం ప్రచారాన్ని కొనసాగించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీల గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. ఒంగోలు ముస్లిం మైనారిటీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి దాదా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మనమందరం కలిసికట్టుగా పనిచేసి ఈ సైకో పాలనను పారతోలి మన బిడ్డల భవిష్యత్తును మనమే నిర్ణయించుకోవాలని ప్రతి ఒక్కరి ఓటు ఈ పరిస్థితుల్లో ఒక ఆయుధంగా మారాలని అభివృద్ధి జరగాలి అంటే నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఒక్కసారి మనమందరం ఈ సైగోపాలనలో ఏ అభివృద్ధి జరిగిందో ప్రజలు వారే నిర్ణయించుకోవాలని ఇప్పటికైనా మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. కాబట్టి రాబోయే ఎన్నికల్లో మన అందరి ఓటు ఒకటే గుర్తు సైకిల్ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభివృద్ధి అశోక్ రెడ్డిని మనం గెలిపించుకోవాలని ఆయన కోరారు.

# శ్రీశైల మల్లన్న తలపాగా ఊరేగింపు



వేటపాలెం, మేజర్న్యూస్: ఈనెల 8వ తేదీన జరుగు మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం పై, నవనందులపై అలంకరించు తలపాగా చీరాల మండలం హస్తినా పురం నందుగల పృధివి వెంకటేశ్వర్లు, కుమారుడు సుబ్బారావు అత్యంత భక్తి శ్రద్ధలతో 41 రోజు తయారుచేసిన తలపాగా ఈరోజు హస్తినాపురం నుండి వేటపాలెంలోకి ఊరేగింపుగా రావడం జరిగింది ఆణుమల్లి మల్లి పేటలోని శ్రీరామలింగ చౌడేశ్వరి ఆలయం వద్ద చేరి, మరలా ఊరేగింపుగా పందెలపల్లి చేరనుంది. ఈ సందర్భంగా భక్తులు యారాసు అరుణ్ బాబు మాట్లాడుతూ అనాదిగా దేవాంగులచే అలంకరింపబడు ఈ తల బాగా హస్తినాపురం పృధివి వారు తయారు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈతలపాగాను మహాశివరాత్రి శ్రీశైల మల్లన్నకు నవనందులకు అర్ధరాత్రి అలంకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగ్రత్తని పోతురాజు, గుత్తి శ్రీనివాస్ బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతీ అర్జీకు శాశ్వత పరిష్కారం చూపాలి

## 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్'లో దినేష్కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్న్యూస్: ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో 'స్పందన', 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 239 అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా సహేతుకంగా పరిష్కరించాలని ఆయన అన్నారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు.

**కొన్ని అర్జీలను పరిశీలిస్తే....**

1.మార్కాపురం మండలం, రాయవరం గ్రామం నుంచి వీరారెడ్డి ఫోన్ చేశారు. వెలిగొండ ప్రాజెక్ట్కు సంబంధించి తమకు రావలసిన నష్ట పరిహారాన్ని త్వరితగతిన అందించాలని కలెక్టర్ న్ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని స్పెషల్ కలెక్టర్ వెలిగొండ ప్రాజెక్ట్ వారిని ఆదేశించారు.

2.గిద్దలూరు నుండి కె.కోటేశ్వరరావు ఫోన్ చేశారు. తమకు రావలసిన కోర్టు అమౌంట్ రీఫండ్ పెండింగ్లో ఉందని, త్వరగా ఇప్పించాలని కలెక్టర్ను కోరారు. ఈసమస్యను పరిష్కరించాలని గిద్దలూరు తహశీల్దారు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, లోకేశ్వరరావు, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభం



గిద్దలూరు, మేజర్న్యూస్: మండలంలోని ఆదిమూర్తిపల్లి గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మార్కాపురం ఎమ్మెల్యే కె.పి.నాగార్జున రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో మొదటి రోజు ఇంటింటి ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆదిమూర్తి పల్లి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నములోని అనేక సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కరపత్రం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్న్యూస్ : జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు, ఆలిండియా కళా రంగం పద్మశ్రీ ఘంటసాల స్వరంజలి వారి సంయుక్త నిర్వహణలో ఈనెల 9వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు' జరగనున్నాయని రంగభూమి కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం సి.వి.యన్ .రీడింగ్ రూమ్ భవన ప్రాంగణంలో జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్, ధేనువుకొండ సుబ్బయ్య, చల్ల నాగేశ్వరమ్మ, షేక్ సిద్ధాంబి, వెలనాటి మల్లిఖార్జునరావు, గుర్రం శివ ప్రసాద్, గ్రేస్ కుమారి, యస్. వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 12 బ్లాక్లో ప్రచారం నిర్వహించిన అన్నా రాంబాబు

## భారీ సంఖ్యలో ప్రచారంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు



మార్కాపురం, మేజర్న్యూస్: ఆదరించండి అండగా ఉంటా, మాటలు చెప్పే వ్యక్తిని కాను,ప్రజా సేవకై రాజకీయాల్లోకి వచ్చానని మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మార్కాపురం పట్టణంలోని 12 బ్లాక్లో ఎమ్మెల్యే అన్నా 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మెహన్ రెడ్డిని, మార్కాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న నన్ను రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వార్డుల్లో ప్రజలు ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సూపర్ సిక్స్ పధకాల ప్రచారం



సీ.ఎస్.పురం, మేజర్న్యూస్: తెలుగుదేశం అధిష్ఠానం ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య సూచనలతో సోమవారం మండలంలో పలుగ్రామాలలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలు అందజేసి రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధి జరగాలంటే తెలుగు దేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రతిఒక్కరు రామరాజ్యస్థాపన కోసం తెలుగుదేశం జనసేన పార్టీలను ఆదరించి అండగా నిలబడి గెలిపించాలని అదేవిధంగా టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు ఉచితగ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సుప్రయాణం, తల్లికి వందనం, 18నుండి 59 సంవత్సరాల మహిళలకు ప్రతిసంవత్సరం ఆర్థికచేయూత, అన్నదాత పథకం, నిరుద్యోగభృతి ఇతర పథకాలు గురించి వివరించారు. కోవిలంపాడు పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత అధికారప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా ఆధ్వర్యంలో గ్రామకమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, పలువురు కార్యకర్తలు అదేవిధంగా మండలంలోని ఆయాగ్రామాల్లో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పధకాల ప్రచారంలో మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో ప్రజల భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్నా..

## ఇళ్లు కట్టించే బాధ్యత కూడా నాదే

## 11, 13 డివిజన్లలో ఇళ్ల పట్టాల పంపిణీలో బాలినేని దంపతులు



ఒంగోలు, మేజర్న్యూస్ :

ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పాను, ఆ మాటకు కట్టుబడి నేడు ఇళ్ల పట్టాలతో పాటు దంపతులకు బట్టలు కూడా పెట్టి ఇళ్ళ పట్టాలు ఇస్తున్నామని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు శ్రీనివాస రెడ్డి తెలిపారు. 11వ డివిజన్ క్లాపేట, 13డివిజన్ కబడ్డీ పాలెంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి బాలనేని శ్రీనివాస రెడ్డి తో పాటు ఆయన సతీమణి బాలినేని శశిదేవి హాజరయ్యారు. బాలినేని మాట్లాడుతూ 7 లేక 8 నెలల్లో టౌన్షిప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని మౌలిక వసతులతో కూడిన టౌన్ షిప్ను ఏర్పాటు చేస్తామన్నారు. మీకు ఇచ్చే ఇళ్ళ విలువ సుమారు పది లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టాలను ఇస్తుంటే టిడిపి నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని తెలిపారు. మొదట పట్టాలు ఇవ్వలేరని ఆరోపణలు చేశారన్నారు. ఇప్పుడు ఇస్తున్న ఇళ్ళ పట్టాలు కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయని గతంలో ఇచ్చిన టిడ్కో ఇల్లు అల్లూరు, కొత్తపట్నం మండలాల్లో ఉన్నాయని తెలుసుకోవాలని బాలినేని తెలిపారు.

# ఎంసీసీ అధికారులకు ఎన్నికల అంశాలపై శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎం సి సి కమిటీలోని అధికారులకు సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి రాగానే అధికారులు అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మండల స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ఎంసిసి కమిటీపై ఉందన్నారు. అధికారిక సమావేశాలు నిర్వహించరాదని, ఏదైనా ప్రారంభించే కార్యక్రమాలకు నిషేధం వర్తిస్తుందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే పార్టీలు, ఆయా అభ్యర్థులకు సమాన అవకాశాలు ఎన్నికల కమిషన్ కల్పిస్తుందన్నారు. అభ్యర్థుల ప్రచారాలు, సభలు, సమావేశాలపై నిశిత పరిశీలన, నిఘా ఉంచా లన్నారు. ఆ పార్టీలు వెచ్చిస్తున్న వాటిని, అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేయాలన్నారు. విభిన్న రీతిలో ప్రచారాలు ఉంటాయని వాటిని గుర్తించాలన్నారు. ముఖ్యంగా నగదు, వస్తువులు, ఇతర బహుమతులతో ఓటర్లను ప్రభావి తం చేసే అవకాశం ఉందన్నారు. కుల, మతాలతో పలువురిని ప్రభావితం చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనన్నారు. ఆధ్యాత్మిక ప్రార్థన మందిరా లలో అభ్యర్థులు సమావేశాలు నిర్వహించరాదన్నారు. ఇలాంటి వాటితో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ఎంసిసి అధికారులపై ఉందన్నారు. మండల స్థాయిలోని ఇతర కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ముందుగా జిల్లా ప్రణాళిక అధికారి కె శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్యలు పలు అంశా లపై శిక్షణ ఇచ్చారు. కార్యక్ర మంలో జిల్లా సం యుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఏఎస్పీ పి.మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎంపీ డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





## స్మశాన స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్మశాన స్థలాలు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. సోమావారం కనిగిరి డివిజన్ రెవెన్యూ అధికారికి పి.జాన్ ఇర్విన్‌కి వినతి పత్రం అందజేశారు. కనిగిరి పట్టణంలోని పాతూరులో గల సుమారు 25 సెంట్లలో ఆరు కులాలకు చెందిన వారు సుమారు వంద సంవత్సరాలు నుండి స్మశానంగా వాడుకొనే భూమిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమించుకోవాలని ఉద్దేశంతో ఫెన్సింగ్ వేసి ఆక్రమణకు ప్రయత్నం చేయగా స్థానికులు వారిని అడ్డుకొనగా వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ బెదిరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు విజ్ఞప్తి చేశారు. ఆయన సానుకూలంగా స్పందించి చర్యలు తీసుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన అధ్యక్షులు ఓబులేసు, వాల్మీకి నాయకులు రామయ్య, నరసింహం, అన్ని కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'సిద్ధం' మహాసభకు భారీగా తరలిరండి

- మండల నాయకులకు అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు సోమవారం ఉదయం తమ నివాసంలో మార్కాపురం మండలం, తర్లపాడు మండల నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మేదరమెట్ల వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి సిద్ధం సభకు ప్రతి గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు అభిమా నులు విరివిగా పాల్గొని సిద్ధం మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరారు. బస్సులలో వచ్చినటువంటి ప్రజలను మీటింగ్ అనంతరం గ్రామాలకు చేర్చవలసిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భైరవకోనలో మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన డియస్పీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏర్పాట్లను సోమవారం కనిగిరి డియస్పీ ఆర్.రామరాజు స్థానిక పోలీసుఅధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భైరవకోన జలపాతం వద్ద దేవస్థానం వద్ద అమ్మవారు స్వామివార్ల దర్శనానికి క్యూ లైన్లు ఏర్పాటు అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం లేకుం డా భక్తులకు ఇబ్బందులు కలగకుండా వాహనసా కర్యా లువాహనాలు నిలుపుస్థలం ఇతర వసతులు గురించి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధురమణారెడ్డి వెంకట రెడ్డిలను అడిగి తెలుసుకుని పలుసూచనలు చేశారు. అదేవిధంగా వేలాదిమంది భక్తులు వస్తున్నందు న తాగు నీటి వసతులు దర్శన ఏర్పాట్లపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని పర్యవేక్షించాలని దేవస్థానం వారికీ సూచించారు. కార్యక్రమంలో డియస్పీ రామరాజు వెంట పామూరు సిఐ రామానాయక్, యస్ఐ ప్రేమ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## పార్టీ విజయానికి కృషిచేయాలి: మంత్రి ఆదిమూలపు సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో కొండేపి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నందున పార్టీ విజయానికి కృషి చేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, కొండపి వైకాపా సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. టంగుటూరు మండలంనకు చెందిన వైకాపా సీనియర్ నాయకులు సుధానగుంట నారాయణ రావు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు సింగరాయకొండ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మండలంలో వైకాపా పార్టీ బలంగా ఉందని మండలంలోని అన్ని గ్రామాల నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తే వైకాపా పార్టీ విజయానికి డోకా లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పంపిన మిమ్మలను గెలిపించి జగనన్నకు ఇస్తామని తెలిపారు. అనంతరం మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి మేలు కలిగించేలా వైకాపా ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలన్నా, జరగాలన్న తిరిగి ముఖ్యమంత్రిగా జగన్ అన్నను గెలిపించుకోవాలని తెలిపారు. విభేదాలను పక్కనపెట్టి తన గెలుపు కోసం కృషి చేస్తే కొండేపి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, సోమేపల్లి మురళీకృష్ణ, ఎస్.కె నజీర్ పులిచెర్ల కోటయ్య, మిరియాల కుమార్ మహిళా నాయకురాలు గొల్లపూడి సునీత, అంబేద్కర్ నగర్, పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీ, సౌత్ బీసీ కాలనీ, వాణి నగర్, బుచ్చి రాజుపాలెం, వెంకటాయపాలెం గ్రామాల నాయకులతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూనుగుంట్ల పై పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కొట్టివేత

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా పనిచేసిన తూనుగుంట్ల సాయిబాబా మరియు వార్డు సభ్యులైన కొన్నిపాటి లోకానంద్,డొక్కు పోతురాజులపై అప్పటి సర్పంచ్ కంభం మరియమ్మ 2017 లో దాఖలు చేసిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును సోమవారం సాయంత్రం గుంటూరు జిల్లా నాలుగవ అదనపు సెషన్స్ జడ్జి కోర్టులో సాక్షాదారాలు లేనందున కేసును జిల్లా న్యాయమూర్తి కొట్టివేసినట్లు ఈరోజు జడ్జిమెంట్ ప్రకటించారని కేసులో నిందితులుగా పేర్కొనబడ్డ తూనుగుంట్ల సాయి బాబా సోమవారం పత్రిక విలేకరులకు తెలియజేశారు. 2017 మార్చి నెలలో సర్పంచ్ కంభం మరియమ్మ తనను కుల దూ షణ చేశారంటూ భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో,సదరు ఫిర్యాదును విచారించిన అప్పటి బాపట్ల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి విచారణలో ఫిర్యాదు లోని విషయాలు అవాస్తవమని నిర్ధారించుకున్న నేపథ్యంలో ఈ కేసును తీసివేయమని పై అధికారులకు ప్రతిపాదించిన నేపథ్యంలో 2018లో ఈ కేసును పోలీస్ అధికారులు తీసివేసినారని, దరిమెల పోలీసులు తీసివేసిన కేసు పై గుంటూరు నాలుగోవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులో ప్రైవేటు ఫిర్యాదును దాఖలు చేసిన కంభం మరియమ్మ పిటిషన్ను గత ఏడు సంవత్సరాలుగా విచారణ సాగిన నేపథ్యంలో సాక్షులను విచారించిన న్యాయమూర్తి ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం కింద కుల దూషణ జరగలేదని, న్యాయమూర్తి నమ్మిన నేపథ్యంలో ఈరోజు సదరు అత్యాచార చట్టం కింద నమోదు అయినటువంటి కేసును కొట్టివేస్తూ తీర్పును ప్రకటించారని సాయిబాబా తెలిపారు.

## శేషవాహనంపై శ్రీస్వామివార్ల గ్రామోత్సవం



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రతమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణస్వామి వార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం అలంకరించిన శేషవాహనంపై స్వామివార్లను ప్రతిష్టించి దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదశర్మ ఆధ్వర్యంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ ఇఓ గిరిరాజు నరసింహబాబు ఉభయదాతలు పామూరు మండలం పోతవరం వాస్తవ్యులు ఇండ్లచెరువు వెంకటస్వామి శ్రీమతి తిరుపతమ్మ దంపతులు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మిట్టపాలెం కోవిలంపాడు గ్రామాలలో మేళతాళాలు బాణసంచా పేలుళ్లమధ్య భక్తుల గోవిందనామస్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా మూడవరోజు సోమవారం ఉదయం స్వామివారికి వివిధపూజలు నిర్వహించి తదుపరి ప్రత్యేక మండపం నందు ఉభయదాతలు బోయమడుగుల ఎంపిటిసి బైరెడ్డితిరుపతిరెడ్డి శ్రీమతి వెంకటసుబ్బమ్మ దంపతులు కుటుంబసభ్యులు వివిధ రకాల పూజలు హెూమాలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె.చినఆదినారాయణ, ఇఓ జి.నరసింహబాబు, ఉభయదాతలు బైరెడ్డి తిరుపతిరెడ్డి వెంకటసుబ్బమ్మ దంపతులు కుటుంబసభ్యులు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న పోలీసుఅధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో భక్తులకు వసతులు దర్శన ఏర్పాట్లపై కనిగిరి డీఎస్పీ ఆర్.రామరాజు పోలీసు అధికారులు దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ ఇఓ గిరిరాజు నరసింహబాబులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని పూజలుచేసిన అనంతరం దేవస్థానం వారు డీఎస్పీ రామరాజు,పామూరు సిఐ యం. రామానాయక్, యస్ఐ జి.ప్రేమ్ కుమార్‌లను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి స్వామివారి ఫోటో ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం పరిసరాలను వసతులను పరిశీలించి మహాశివరాత్రి సంధర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటుచేస్తామని అదేవిధంగా వైభవంగా జరిగే గండదీపోత్సవం గ్రమోత్సవం గురించి అడిగి అవసరమైన సిబ్బందిని ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామరాజు, సిఐ రామానాయక్, యస్ఐ ప్రేమ్ కుమార్, చైర్మన్ ఆదినారాయణ, ఇఓ నరసింహబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా చంద్రారెడ్డి బాధ్యతలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన తహశీల్దారుగా ఏ.వి.పి.చంద్రారెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి.ఏ.ఓగా పనిచేస్తూ బదిలీపై ఉలవపాడుకు వచ్చారు. ఇక్కడ తహశీల్దారుగా పనిచేస్తున్న కె.రవి బాబు, కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి.ఏ.ఓగా బదిలీ అయ్యారు.

## శివ స్వాములు కఠోర పాదయాత్ర

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడులో శివ స్వాములు మండల దీక్ష 41 రోజు తీసుకొని నిత్యం శివస్మరణతో శివునికి పూజలు నిర్వహించి మండల దీక్ష పూర్తి చేసుకుని సోమవారం స్థానిక జ్ఞాన ప్రసున్నాంబ సమేత కాళహస్తీశ్వర స్వామి శివాలయం నందు గురువుచే



ఇరుముడులు కట్టించుకొని సాయంత్రం కురిచేడు నుండి శ్రీశైల దేవస్థానం నాకు బయలుదేరి శ్రీశైలంలో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారికి సమర్పించి దీక్ష విరమణ చేయటానికి కాలినడకతో మేళ తాళాలతో బయలుదేరారు. కఠోర దీక్ష పట్టించి శివ స్వాములు నిత్యం శివ స్మరణ చేస్తూ సర్వేజనా సుఖినోభవంతు అంటూ తమ స్వార్థం తో పాటు సమాజ శ్రేయస్సు జరగాలని కోరుతూ కఠోర పాదయాత్రను 110 కి.మీ కురిచేడు నుండి శ్రీశైలం వరకు నల్లమల అడవుల సైతం లెక్కచేయకుండా బయలుదేరారు. దారి పొడవున వారికి ఉచిత అన్నం, ఉదయం సాయంత్రం అల్పాహారం, చిప్పగిరి ఎలమంద సిక్కు, శివమ్మ దంపతులు ఏర్పాటు చేస్తూ సేవ చేసుకుంటున్నారు. శివ స్వాములకు మండల దీక్ష 41 రోజు దాతల సహాయంతో అన్నదాత సుబ్బారెడ్డి అన్నసంతర్పణ చేశారు.

## 25 వేల మందితో 'సిద్ధం' సభకు వెళ్లేందుకు సిద్ధం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ మార్కాపురం మ్మెల్యే కుందురు రఘు కంటైనర్ వద్ద 6 మండలాల



వైస్సార్సీపీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిద్ధం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 6 మండలాల వైస్సార్సీపీ నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఒక్కరు ఇబ్బంది పడకుండా ఉండేందుకు బస్సులు ఏర్పాటు చేశామని, ఆయా మండలాల వారిగా ప్రతి ఒక్క కార్యకర్త, నేత తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## విధులకు సచివాలయ ఉద్యోగులు డుమ్మా

### - ఇక్కట్లు పడుతున్న ప్రజలు





కురిచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కురిచేడు పంచాయతీలోని సచివాలయం-1 సచివాలయం-2 లలో పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగస్తులు సోమవారం ఉదయం ఉద్యోగ పని సమయంలో విధులకు హాజరు కానందున ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే పని దినాల్లో ముఖ్యమైన వారం సోమవారం ఇలాంటి రోజు కూడా సచివాలయం ఉద్యోగులు నిర్లక్ష్యంగా సమయపాలన పాటించకపోవడం బాధాకరమైన విషయమని పెదవిరుస్తున్నారు.. మొత్తం ఒక్కొక్క సచివాలయంలో 8 మంది ఉద్యోగస్తులు రెండు సచివాలయాల్లో కలిసి 16 మంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా ఒక్కరంటే ఒక్కరు కూడా విధులకు కార్యాలయంనకు హాజరు కావలసిన సమయంలో హాజరు కాకపోవటం ఎంత విడ్డూరం. మండల కేంద్రమైన కురిచేడు సచివాలయానికి సమన్వయం పాటించడంలో ఉద్యోగులు చూపుతున్న నిర్లక్ష్యం వారు పై అధికారులు చేస్తున్న పర్యవేక్షణకు పరాకాష్టగా నిలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఉద్యోగస్తుల బాధ్యతలో నిర్లక్ష్యం వీడి సమన్వయం పాటించే విధంగా వారిని మేల్కొల్పవలసిన బాధ్యత మండల, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పై ఉన్నది అని చెప్పవచ్చు. అంతేగాక మండలంలో పంచాయతీ ల అభివృద్ధికి చేపడుతున్న పథకాలు కూడా సమర్థవంతమైన పరిశీలన లేక నిధులు నిర్వీర్యమైపోతున్నాయని కూడా ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదైనా సమాజాభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగులు చొరవతో బాధ్యతలు నిజాయితీతో వ్యవహరిస్తే సమాజ అభివృద్ధి జరిగిద్ది ప్రజలు సంతోషంగా ఉంటారు నాయకులు ఎందుకోసమైతే నిధులను పంచాయతీలకు ఇస్తున్నారో అది జరిగింది కాబట్టి ఉద్యోగస్తుల యొక్క విధులు నిర్వర్తించే విధానం సమాజానికి సమాజ శ్రేయస్సు కి చాలా చాలా అవసరం. మండలంలో కచ్చితంగా లోతైన పరిశీలన చేయాలని, యమ్ పుస్తకాలలో చూపిన విధంగా పనులు ఎంతవరకు జరిగాయో ఎటువంటి ప్రభావాలకు లోన్ కాకుండా అధికారులు పరిశీలించినట్లయితే ప్రభుత్వం ఆశించిన విధంగా సమాజ అభివృద్ధి జరుగుతుందని ప్రజా సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉభయ దేవాలయాలు దర్శించుకున్న రాఘవులు, వెంకట సుబ్బారావు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పుణ్యక్షేత్రాల్లో ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి, శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వార్లను విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి యాక్కలిరాఘవులు దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు ఇమ్మడి శెట్టి వెంకట సుబ్బారావు, వి.హెచ్.పి యోగా



సభ్యులు సోమవారం ఉభయ దేవాలయాలను దర్శించుకున్నారు. ఉభయ దేవాలయాల్లోని ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ శర్మ విశ్వం నారాయణ శర్మలు ప్రత్యేక పూజలు వారికి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ ప్రధానార్చకులు దేవస్థానం అధ్యక్షులు దేవస్థానం శేష వస్త్రాలను వారికి బహుకరించారు.

## కందుల కొనుగోలు ప్రారంభం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దఉల్లగల్లు రైతు భరోసా కేంద్రం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి ఫారూఖ్ మాట్లాడుతూ రైతులు పండించిన కందులను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలి. ధర రూ.9390.79లు అని తెలిపారు. రైతులకు వారి బ్యాంకు ఖాతాలో 10 రోజులలో జమచేయడం జరుగుతుంది. దళారీ వ్యవస్థ ద్వారా మోసపోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జె.ఆంజనేయులు, పి.ఏ సి.యస్, చైర్పర్సన్ కుమ్మేత వెంకటరెడ్డి, సి.ఈఓ కె.వి.వి నరసయ్య, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## న్యాయ వాదులు నిరసన

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి బార్ అసోసియేషన్ న్యాయ వాదులు దర్శి కోర్టు ఆవరణలో సోమవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా న్యాయ వాది కోటిరెడ్డి మాట్లాడుతూ,భూ యాజమాన్యం హక్కుల చట్టం ను రద్దు



చేయాలనీ కోరారు. భూ హక్కుల చట్టం వలన రాబోయే రోజుల్లో ప్రజలు తమ భూములను కొల్పోయే ప్రమాదం ఉంది అని కక్షి దారులకు వివరించారు. ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, న్యాయ వాదులు వీరపనేని రంగ, పరిటాల సురేష్,శివ శర్మ, రమేష్, ప్రేమ కుమార్, గడ్డి రాజశేఖర్ రెడ్డి, కోటి రెడ్డి, మంజుల, శ్రీనివాసులు, చెన్న కేశవులు, రవి, రాజ్ కుమార్, ఎనోరమ్మ, శ్రీనువాసరెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలి

చీరాల, ఇంకొల్లు, మేజర్ న్యూస్: విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించు కోవడం వలన పారిశ్రామిక వేత్తలు రాణిస్తారని డీఈవో కె నారాయణరావు సూచించారు. స్థానిక ఏబీఎం ఉన్నత పాఠశాలలో సోమవారం ఎంటర్ ప్రెన్యూరియల్ మైండ్ సెంట్ డెవలప్మెంట్ జిల్లా స్థాయి ప్రదర్శనను నిర్వహించగా ముఖ్య అతిథిగా డీఈవో నారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో నారాయణరావు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ,



ఈఎండీపీ స్వచ్ఛంధ సంస్థ సంయుక్తగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11 పాఠశాలకు చెందిన విద్యార్థు లు రూపొందించిన ఎక్స్ పోలో ప్రదర్శించగా రెండు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయని తెలిపారు. జె పంగులూరు మండలం బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అయిన దివ్య షేక్ సమీరా రూపొందించిన ప్రొడెక్షన్ ఆఫ్ మోడరన్ కీ చైన్స్ అండ్ డాలర్స్ అనే ప్రదర్శనకు మొదటి మొదటి బహుమతి, ఇంకొల్లు ఎన్ఆర్ఎన్ఎస్ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి శృతికి రూపొందించిన మొరింగాకారం (మునగాకు కారం) అనే ప్రదర్శనకు ద్వితీయ బహుమతి వచ్చాయని వివరించారు. ఈ ఇద్దరు విద్యార్థినీలు ఈ నెల 6వ తేదిన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శన పోటీలో పాల్గొంటారని జిల్లా సైన్సు అధికారి మహమ్మద్ సాదిక్ తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలకు మెమోంటోలు, ప్రశంసా పత్రాలు ప్రధానం చేసి అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేత కెవి రామ గోపాల శర్మ, ఉప విద్యా శాఖాధికారి జి వెంకటేశ్వర్లు, బాపట్ల ఎంఈవో డి ప్రసాద్‌రావు, ఈఎండీపీ జిల్లా మేనేజర్ జె భానుకిరణ్, జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి మాస్టారు, సికింధర్ మీర్జాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పరిచయాలతో 'హ్యాట్రిక్' కొట్టేనా...!!

### - ఇంటింటి ప్రచారంతో దూకుడు పెంచిన బి.ఎన్. - ఇరుపార్టీలు చీమకుర్తిపై ప్రత్యేక దృష్టి..

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ, ఎన్నికల వేడి రోజు రోజుకు పెరుగుతుంది. చీమకుర్తిలో అభ్యర్థుల పర్యటనల తాకిడి పెరుగుతూ ఉంది. దీంతో కార్యకర్తల జోరు పెంచుతున్నారు. సంతనూతలపాడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో ప్రధాన ఇరుపార్టీలు ధీటైన అభ్యర్థులను రంగంలోకి దించినట్లే రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్న మేరుగ నాగార్జున అధికార వైసీపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నట్లు దాదాపు ఖరారైనట్లే..అలాగే తెలుగుదేశం,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఇప్పటికే బి.ఎన్.విజయకుమార్‌ను ఆ పార్టీ అధినేత చంద్రబాబు అధికారికంగా ప్రకటించటం జరిగింది. దీంతో నియోజకవర్గంలోని చీమకుర్తితో పాటు మిగిలిన మండలాల్లో విస్తృత పర్యటనను కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ వైసీపీ సమన్వయకర్తగా ఉన్న మేరుగ నాగార్జున నియోజకవర్గంలోని మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పరిచయ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ పరిచయాలతో నియోజకవర్గంలో వైసీపీ హ్యాట్రిక్ కొట్టనుందా అన్న సందేహాలు కార్యకర్తలు, రాజకీయవిశ్లేషకుల్లో అనుమానాలు కలిగిస్తుంది. వైసీపీ ఏర్పడిన తర్వాత 2014,2019లో వైసీపీ సంతనూత లపాడు నియోజకవర్గంలో విజయభావుటా ఎగురవేసింది. 2024లో అదే వైసీపీ పార్టీకి అభ్యర్థిగా ప్రస్తుత సమన్వయకర్తగా కొనసాగుతున్న మంత్రి మేరుగ నాగార్జున విజయంతో హ్యాట్రిక్ అందిస్తారా లేదా వేచిచూడాల్సిందే..

ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థియైన






చీమకుర్తిలో పరిచయ కార్యక్రమంలో సంతనూతలపాడు వైసీపీ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున.... ఇంటింటి ప్రచారంలో టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్.

బి.ఎన్.విజయకుమార్ ఇప్పటికే సంతనూతలపాడు నియోజకవర్గంలో తనదైన శైలిలో నియోజకవర్గంలో ఉన్న పరిచయాల పట్టుతో తన ప్రచార హోరును రోజురోజుకు పెంచుతూ, ప్రతి ఇంటి గడప తొక్కుతూ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతం కంటె తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసైనికులను కలుపుకొని ఉమ్మడి రాజకీయ వేదికలను కొనసాగిస్తున్నారు. వివిధ సామాజిక ప్రాంతాల వారిగా పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో 2009 కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బి.ఎన్.విజయకుమార్ పనిచేశారు. రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రత్యేక పరిస్థితులల్లో 2014,2019 టిడిపి అభ్యర్థిగా బి.ఎన్.పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిచెందారు. 2024 ఎన్నికల్లో పట్టుదలతో విజయంసాధించాలన్న లక్ష్యంతో విజయకుమార్‌తో పాటు పార్టీ నాయకత్వం, జనసేన ఉమ్మడి వ్యూహరచనలు కొనసాగిస్తున్నారు.

# గుండ్లకమ్మ బ్రిడ్జిని కాపాడండి

- తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన ప్రజా సంఘాలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణానికి పరసర గ్రామ ప్రజలకు తాగునీటి మరియు సాగునీటి అవసరాలకే కాకుండా వందల గ్రామాల వ్యాపార అవసరాల రవాణా వారధిగానున్న గుండ్లకమ్మ బ్రిడ్జిని కాపాడండి అంటూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ మహబూబ్ సుభాని కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ గుండ్లకమ్మ నదిలో బ్రిడ్జి సమీపంలో అక్రమ ఇసుక తవ్వకం చేపట్టటం నిబంధనలకు విరుద్ధమని, ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రభుత్వ ఆస్తులను,



వనరులను నాశనం చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ విధంగా బ్రిడ్జి సమీపంలోనూ, మంచినీటి బావుల వద్ద అక్రమ ఇసుక తవ్వకం ద్వారా వేసవికాలంలో త్రాగునీటికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇసుక అక్రమ తవ్వకందారులపై ఉక్కు పాదం మోపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రజా సంఘాల సభ్యులు ఎర్రమోతు నాగయ్య, సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కే ఎల్ డి ప్రసాద్, చెన్నుపల్లి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# 6న మండల వైసీపీ పార్టీ కార్యాలయ ప్రారంభం

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని రేణంగివరం వద్ద జాతీయ రహదారి పక్కనే మండల వైఎస్ఆర్సిపి నూతన కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బెజ్జం శ్రీనివాసరెడ్డి మండల కన్వీనర్ స్వయంపు హనుమం తరావు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లా



డుతూ ఈనెల ఆరవ తేదీన పార్టీ కార్యాలయం ప్రారంభిం చేందుకు అద్దంకి నియోజకవర్గం ఇన్చార్జి పాణెం చిన్న హనీమిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని తెలిపారు. ముందుగా రేణంగి వరం ఫ్లై ఓవర్ నుండి జాగర్లమూడి వారి పాలెం మీదగా ముప్పవరం నుండి వైయస్సార్సీపి కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముప్పవరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వేలాది కార్యకర్తలు నడుమ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాదె బ్రహ్మారెడ్డి, రేణంగి వరం సర్పంచ్ భూమా హరి ప్రసాద్ రెడ్డి, అలవలపాడు సర్పంచ్ నన్నేసా, కొండ మంజులూరు ఎంపీటీసీ రాంబాబు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సంధి పోగు బుజ్జి, బీసీ సెల్ కన్వీనర్ భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాలిపేట ఎస్టీ కాలనీ వారికి ప్యాకేజీ అమలు చేయాలి

కందుకూరు,మేజర్న్యూస్: రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామం సాలిపేట ఎస్టి కాలనీలో నివాసం ఉన్న వారందరికీ ప్యాకేజీ అమలు చేయాలని సోమవారం నాడు స్పందన కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ జి విద్యాధరికి సాలిపేట గిరిజనులు వినతి పత్రం అందజేశారు. కాలనీలో 102 మంది ఎస్టీ ,ఎస్సీ బీసీలు నివాసం ఉన్నారని ఇందులో 84



మందికి మాత్రమే ప్యాకేజీ ఇస్తామని లిస్టులో చేర్చారని, ఇంకా మిగిలిపోయిన కూడా సర్వే చేసి లిస్టులో చేర్చి ప్యాకేజ్ ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి సబ్ కలెక్టర్ స్పందిస్తూ వెంటనే వారిని కూడా లిస్టులో చేర్చి గిరిజనులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. చనిపోయిన వారి స్థానంలో వారి బంధువులకు అవకాశం కల్పిస్తామని కూడా అన్నారు. ఇక్కడ పనులు లేక వలస వెళ్లిన గిరిజనులు పనులు మానుకొని నెల రోజుల నుండి ఇక్కడే ఉన్నారని పని చేసుకోవడానికి కూడా ఇక్కడ పని లేదని, వెంటనే మాకు రావలసిన ప్యాకేజీ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య, చాపల మీర య్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎస్ఏ.గౌస్, జివిబి కుమార్, సాలిపేట ఎస్టి కాలనీ వాసులు చేవూరి స్వామి బాపట్ల కాలేషా, చెందేటి మస్తాన్ రావు, జీవన్ బాబు రాపూరి శేషయ్య మానికల చెంచమ్మ దాసరి వెంకటేష్ పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ విస్తృత ప్రచారం

కనిగిరి, మేజర్న్యూస్: కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో విస్తృతంగా ప్రచారం చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్,వైస్ చైర్మన్ పులి శాంతి ఎస్వీఎస్ గోవర్ధన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం





నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి శాసనసభ్యుగా తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి గెలిపించాలని ప్రజలను కోరారు. తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు ,ఎంపిపి దంతులూరి ప్రకాశం ,జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకటరత్నం, కౌన్సిలర్ దేవకి రాజీవ్, పసుపులేటి దీప, హుస్సేన్ పురం సర్పంచ్ దద్దాల మంజు భార్గవి, సూరసాని మోహన్ రెడ్డి, సిద్ధారెడ్డి, మన్సూర్, కో ఆప్షన్ సభ్యులు చింతం శీను, గూడూరు అబ్రహం లింకన్, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, మూలే గోపాల్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుర్రాను కలిసిన ఉలవపాడు వైకాపా వర్గీయులు

కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉలవపాడు మండల వైకాపా వర్గీయులు కలిశారు. చాకిచర్ల గ్రామం ఎంపీటీసీ రాజు, మాజీ సర్పంచ్ అవుల జయరాం, గ్రామ పార్టీ అధ్యక్షులు సోమయ్య, బాబు, తిరుపతి, ముత్యాలు, రమణయ్య, వెంకటేశ్వర్లు, హరి బాబు, రవీంద్ర,సుబ్బయ్య ఉన్నారు. అలాగే వీరేపల్లి గ్రామం సర్పంచ్ శ్రీనివాస రాజు, అదాము రిటైర్డ్ టీచర్, అదాము, ప్రసాద్, వార్డు మెంబెర్ సూరి నారాయణ,మోసే,సుధాకర్ తదితరులు కలిశారు.

# పేదలకు భరోసా వైయస్సార్ ఆసరా

గిద్దలూరు, మేజర్న్యూస్: పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల వైస్సార్ ఆసరా కార్యక్రమనికి



ముఖ్య అతిధిగా గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా, పేదలకు భరోసా, చంద్రబాబు పాలన ఏపీకి శాపమైంది. ప్రజలకు ఒక ఆసరా లేదు, ఒక భరోసా లేదు. కోట్లాది జనం దిక్కులు చూస్తున్న దుస్థితి అలాంటి సమయంలో నేనున్నాను. నేను విన్నాను అంటూ జగనన్న రావడంతో ఏపీలో బీద బిక్కి ప్రజలకు ప్రాణం లేచొచ్చింది. గిద్దలూరు రాచెర్ల, కొమరోలు మండలాలకు సంబంధించిన



మహిళ సంఘాల వైస్సార్ ఆసరా చెక్కులను పంపిణి చేశారు. గిద్దలూరు 5,51,64,000 కోట్లు, రాచెర్ల 5,19,77,000 కోట్లు, కొమరోలు 5,25,64,000 రూపాయలు చెక్కులను పంపిణి చేశారు.అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు వార్డ్ మెంబర్లు రాజీనామా

- కాకపుట్టిస్తున్న వైసీపీ వర్గ పోరు
- వైసీపీలో తారస్థాయికి చేరిన వర్గ విభేదాలు
- ఎంపీపీ భర్త తీరుపై వ్యతిరేకత





తర్లుపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు పంచాయితీలో ముగ్గురు వార్డ్ మెంబర్లు ఒక్కసారిగా సోమవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు రాజీనామ పత్రాన్ని సమర్పించారు, రెండో వార్డ్ మెంబర్ ఫాతిమ, ఎనిమిదివ వార్డ్ మెంబర్ బొప్పరాజు కొండయ్య, తొమ్మిదవ వార్డ్ మెంబర్ ఎరువ నారాయణమ్మలు తమ వార్డ్ మెంబర్ పదవికి రాజీనామా పత్రాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓకి సమర్పించారు వీరు ముగ్గురు కూడా వైసిపీలో కీలక నేతలు తమకే సంక్షేమ



పథకాలలలో అన్యాయం జరిగితే ఇంకా మా వార్డు ప్రజలకు ఇంకేమి న్యాయం చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రెండవ వార్డ్ ఫాతిమ మాట్లాడుతూ ఉండేందుకు గూడు కూడా లేక పోతే అధికారులు ప్రజాప్రతినిధులు ఇంటి స్థలం కొరకు ప్రదక్షిణలు చేసిన పట్టించుకునే నాదుడే లేడు అద్దె ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి ఉన్నది, మా వార్డు ప్రజలకు ఇంకా ఏమి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

### వైసిపీలో భగ్గుమంటున్న విభేదాలు....

- అన్నాకు ఎదురీత

తర్లుపాడులో వైసిపీ నాయకుల వర్గ విభేదాలు రోజు రోజుకు భగ్గుమంటున్నాయి దీనితో మార్కాపురం ఇంచార్జీ అన్నా రాంబాబు కు ఎదురీత కానున్నది తర్లుపాడు ఎంపీపీ భర్త సూరెడ్డి రామసుబ్బారెడ్డి వ్యతిరేక వర్గం ఆయనపై తీవ్రంగా విరుచుకు పడుతుంది, పార్టీని నమ్ముకుని కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసిన నాయకులకు సంక్షేమ పథకాలలో మొండి చెయ్యి చూపించి అనర్హులకు ఇష్టారాజ్యంగా కట్టపెడుతున్నారని గణేష్ రెడ్డి యూత్ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఈయన చేసిన అవినీతి అక్రమాలపై స్వయంగా 50మంది యువకులు పిర్యాదు చేశారు, ఎంపీపీ భర్తకు ప్రాధాన్యత ఇస్తే మేము పార్టీకి వ్యతిరేకంగా చేస్తామన్నారు. దీంతో అన్నా రాంబాబు సంక్షిద్ధంలో పడ్డారు,పార్టీ గెలుపుకు మీరు కష్టపడి పనిచేస్తే ఎవరి ప్రమేయం లేకుండా మీకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. తర్లుపాడులో ఎంపీపీ భర్త సూరెడ్డి సుబ్బారెడ్డికి వ్యతిరేకంగా ఒకేసారి ముగ్గురు వార్డ్ మెంబర్లు రాజీనామా చేయడంతో ప్రజల్లో చర్చనీయంగా మారింది. ఈ రాజీనామా పర్వాలు మరో ముగ్గురు వార్డ్ మెంబర్లు కూడా కొనసాగించొచ్చు అని చర్చ జరుగుతుంది రెండు వర్గాలను కలిసి కట్టుగా అన్నా రాంబాబు పని చేయించుకుంటాడో లేదో వేచి చూడాల్సిందే.

# నేడు రాష్ట్ర స్థాయి 'జయహో బిసీ' సభను విజయవంతం చేయాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు గుంటూరులోనే జరిగే రాష్ట్ర స్థాయి జయహో బీసీ సభను విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు గల మైదానంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులుపవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లా పరిధిలో అన్ని నియోజకవర్గాల నుండి రాష్ట్ర బీసీ కమిటీ సభ్యులు, జిల్లా బీసీ కమిటీ సభ్యులు, నియోజకవర్గ బీసీ కమిటీ సభ్యులు, మండల బీసీ కమిటీ సభ్యులు, గ్రామ బీసీ కమిటీ సభ్యులు, రాష్ట్ర బీసీ సాధికార సమితి కమిటీ సభ్యులు, జిల్లా బీసీ సాధికార సమితి కన్వీనర్స్, కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ బీసీ సోదరులు, సోదరీమణులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్ని జయహొ బీసీ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు ఈవిఎంలపై అవగాహన కల్పించాలి

### ఈవిఎంల గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎన్నికల ఓటింగ్ యంత్రాలు భద్రపరచు గిడ్డంగి భవనంలో వున్న ఈ.వి.ఎం.లను సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బయటికి తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ప్రజలకు ఈ.వి.ఎంలను రానున్న ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ఓటర్లకు ప్రదర్శన రూపంలో చూపించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి వచ్చిన తహశీల్దార్‌లకు ఈ.వి.ఎం.లను పంపిణీ చేస్తున్నామని ఆయన చెప్పారు. పూర్తిస్థాయి భద్రత మధ్య ప్రతి అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాలకు బి.యు, సి.యు, వి.వి.ప్యాడ్స్‌లను పంపిస్తున్నామన్నారు. దీనికోసం ప్రత్యేక మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడి నుంచి పంపిస్తున్న ఈ పరికరాలను ఈ.వి.ఎం మేనేజ్మెంట్ సిస్టంలో నమోదు చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ.వి.ఎం వివరాలతో పాటు, సీరియల్ నెంబర్లు కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఒక కాపీ ఇస్తున్నామన్నారు. ఈ అవగాహన కార్యక్రమం పూర్తయిన తరువాత తిరిగి ఈ.వి.ఎంలను గిడ్డంగి భవనానికి చేర్చనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈఈ.వి.ఎం.లను సాధారణ ఎన్నికలలో వాడుకోవడానికి వీలుగా ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను పూర్తిచేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్.కాంగ్రెస్), రాజశేఖర్, గుర్రం సత్యం, (బి.జె.పి.), స్వరూప్, కాలేషాబేగ్ (టి.డి.పి.), రఘురాం (సి.పి.ఎం.), రసూల్ (కాంగ్రెస్), మండల తహశీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.









# టిడిపిలోకి వలసల పర్వం...

### ఒంగోలులో వైసీపికి బిగ్ షాక్
### తెదేపాలోకి క్యూ కడుతున్న వైసీపి క్యాడర్
### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికిన దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. ఒంగోలులోని ప్రతీ డివిజన్‌లో వైసీపి క్యాడర్ టిడిపిలోకి క్యూ కడుతున్నారు. మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు. పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని దామచర్ల పిలుపునిచ్చారు.

**టిడిపిలోకి 100 కుటుంబాలు....**

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నాయకులు నెలకుర్తి శ్రీనివాసరావు (బొట్టు శ్రీను), వేమూరి సుబ్బారావు, దుబాయ్ వెంకటేశ్వర్లు, మేకల శివ, చెక్కల బ్రాహ్మయ్య, మోతుకూరి నరేష్, షేక్ జానీ, కారుమూరి తిరపతరెడ్డిలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. సుమారు 100 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**7, 8 డివిజన్లలో....**

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో 7, 8వ డివిజన్లకు చెందిన వైసీపీ నాయకులు టిడిపిలోకి చేరారు. యన్నబత్తిన సీతారామయ్య, చావా కృష్ణ, సుదనగుంట వెంకట్రావులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో చేరారు. వారి అనుచరులు 25 మందికి దామచర్ల పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొత్తపట్నం మండల ముఖ్య నేతలతో.....**

ఒంగోలు నగరంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం కొత్తపట్నం మండలంలోని ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులుతో మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమావేశం నిర్వహించారు. నేతలకు దిశా నిర్దేశం చేశారు. టిడిపి గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు.

# ఘనంగా ముగిసిన సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞం

### కన్నుల పండగగా సీతారాముల కళ్యాణం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన రామావతారం రావణాసురుడి వధతో జగత్ విఖ్యాతిగాంచిందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. గత పది రోజులుగా ఒంగోలు మండలం వలివేటివారిపాలెంలోని శ్రీకోదండ రామస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వాల్మీకి సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞం రావణాసురుడి వధతో ముగిసింది. ముగింపు సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని, శ్రీరామ యజ్ఞాన్ని నిర్వాహకులు నల్లమోతు బాలగంగాధర్, ఇందుమతి దంపతులు, ప్రవచకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, పద్మావతి దంపతులు జరిపించారు. అర్చక స్వామి నారాయణం కళ్యాణ్ చక్రవర్తి, నారాయణం వేణుగోపాల్, కృష్ణ కిరీటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం నిర్వాహకులు పదిరోజులు సంపూర్ణ రామాయణ ప్రవచనం చేసిన పొన్నూరు వేంకట శ్రీనివాసులుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయికుమార్, పొత్తూరి బదరి కృష్ణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పురుగు మందులు, ఎరువులు దుకాణాలు తనిఖీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేటలోని ఎరువులు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచారకులు డి.బాలాజీ నాయక్, బేస్తవారిపేట వ్యవసాయ అధికారి జక్కం మెర్సి సోమవారం తనిఖీలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ బాలాజీ ఏజెన్సీస్ దుకాణంలో అనుమతులు లేకుండా అమ్ముతున్న బయో పురుగుల మందులు ఈ షాపు వారు కాకుండా ఏ ఏజెన్సీ వారైనా అమ్మకూడదని అమ్మిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ఎరువులు కానీ పురుగు మందులు గాని కొన్న రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని హెచ్చరించారు.



# టీడీపీలోకి వలసల వెల్లువ

కనిగిరి మున్సిపాలిటీ పాతూరులో 14 కుటుంబాలను వైసీపీ నుంచి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టీడీపీ నాయకులు జింకా రామకోటి, సీదా మధు, మాల్యాద్రి, వల్లెపు మణి, ఆకాష్, సీదా నరసింహ, మహేష్ బాబు, అశోక్, కొండయ్య, శ్రీనివాసరావు, షరీఫ్, ఆవుల మహేష్, మల్లికార్జున, వినయ్

\- కనిగిరి, మేజర్‌న్యూస్

## విద్యా, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ గ్రామపంచాయతీకి చెందిన షేక్ ఆరిఫా పిల్లల చదువుల నిమిత్తం వారికి దొనకొండ మండల యువ నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి ఆర్థిక సాయం అందచేశారు. అనంతరం దొనకొండ గ్రామానికి చెందిన షేక్ అమిద్ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. అలాగే షేక్ మున్నాభాయ్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారు ఇరువురిని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారికి ఆర్థిక సాయం అందించారు.



ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విద్య, వైద్య ఖర్చు నిమిత్తం తమకు ఆర్థిక సాయం చేసిన వెంకన్న చౌదరికి వాళ్లు కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండలంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వెంకన్న చౌదరికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు పులిమి రమణ యాదవ్, షేక్ ముసామియా, సర్దార్ షేక్ సుభాని, సింగమనేని హనుమంతు, విప్పర్ల శేషు, బోయపాటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: రిటైర్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం పట్టణంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం వైస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికలలో నన్ను మార్కాపురం నుండి పోటీ చేయమని ఆదేశించడం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్నికల బరిలో నిలవడం జరిగింది. ప్రతి ఒక్కరూ సహకారం అందించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం అన్నా రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్, రిటైర్ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ ఇమ్మడి శెట్టి బాల సుబ్బరావు ఉన్నారు.



## బందీసాహేబ్‌ను కలిసిన కృష్ణ చైతన్య

పొదిలి,మేజర్‌న్యూస్ : వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటీసీ సభ్యులు షేక్.బందీసాహేబ్‌ను,మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య కలిశారు. క్షేమ, సమాచారాలు,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ అభివృద్ధి కోసం, రాంబాబు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఆయన వెంట వైసీపీ నాయకులు జిల్లా కార్యదర్శి జి.చెన్నారెడ్డి, ఫస్ట్ క్లాస్ కాంట్రాక్టర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ డి.శ్రీనివాసరెడ్డి, వర్షం ఫిరోజ్ తదితరులు ఉన్నారు.



## సెల్ వ్యాపారుల వివాదాన్ని పరిష్కరించిన గునుపూడి

పొదిలి,మేజర్‌న్యూస్ : రాజస్తాన్ నుంచి వచ్చిన వారికి, స్థానిక సెల్ ఫోన్ వ్యాపారులకు మధ్య విక్రయాల విషయంలో వివాదం నెలకొంది. వివాదం రోజు రోజుకు పెరుగుతుంది. విషయం పోలీస్‌స్టేషన్ వరకు వెళ్ళినా పరిష్కారం



కాలేదు. ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, టిడిపిరాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ వివాదాన్ని సున్నితంగా, చాకచక్యంగా, ఎవరికీ ఇబ్బంది కలగని రీతిలో పరిష్కరించారు. దీంతో వ్యాపారులు గునుపూడి పెద్దరికాన్ని అభినందించారు. సమస్యను జటిలం కాకుండా పరిష్కరించిన గునుపూడి భాస్కర్ అందరి నుంచి అభినందనలు అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్.జిలానీ, టిడిపి మైనారిటీ జిల్లా కార్యదర్శి షేక్.రసూల్, సెల్ దుకానాల యజమానులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వం వైకాపా

### - ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలన్నదే జగనన్న ద్యేయం

### - పట్టాలు పంపిణీ కార్యక్రమం లో బూచేపల్లి



దర్శి, మేజర్ న్యూస్: పేదల ప్రభుత్వం వైకాపా అని, వారి ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు జగనన్న అని మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జి బుచే పల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణం లో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడితు సంక్షేమ సారధి జగనన్న అని అన్నారు.పేద ప్రజలు కి ఇచ్చిన మాట ప్రకారం జగనన్న కట్టుబడి ఉన్నారానిన్నారు. జడ్. పి ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతు ఇంటి స్థలాలు ను పేదలకు కేటించిన ఘనతా జగన్ దక్కుతుంది అని అన్నారు. రాష్ట్రం లో ని ప్రతి గ్రామం లో పేదల కు ఇంటి స్థలాలు ను ఏర్పాటు చేసి గృహాల ను ఏర్పాటు చేసింది వైకాపానే నని అన్నారు.

# 50 వైసీపీ కుటుంబాలు తెదేపాలో చేరిక





మార్కాపురం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని పొదిలి మండలంలో మూగచింతల గ్రామంలో 50 వైసీపీ కుటుంబాలు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసిపి పార్టీ తమ ఓట్లు దండుకొని గ్రామాల అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసారని, కందుల నారాయణ రెడ్డితోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అవుతుందని, మార్కాపురం జిల్లా సాధన సాధ్యమని, మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి అవ్వాలంటే ఒక్క కందుల నారాయణరెడ్డితో సాధ్యమని భావించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వారు ఇక మీదట తెలుగుదేశం కార్యకర్తలని వారికి ఏ అవసరం వచ్చినా వారిని ఆదుకుంటాను అని అన్నారు. తెలుగుదేశం పార్టీ లో చేరినవారిలో గుమ్మళ్ళ సుబ్బారావు, కిలారి శ్రీనివాసులు, బత్తినేని హరిబాబు, గజ్జ ఏలీయా, వేల్పుల ఏసేబు, బండారు పెద్ద సుబ్బారావు, వేల్పుల లేవి, అన్నవరపు ఆంజనేయులు, గజ్జ దేవయ్య, నలబోతుల నాగేశ్వరరావు, నల్లబోతుల సుబ్బారావు, నలబోతుల శ్రీను, నల్లబోతుల చెంచురామయ్య, నాలబోతుల పుల్లయ్య, కోలా శేఖర్, తిరగబత్తిన చిరంజీవి, జనుమాల శివ, తిరగబత్తిన శాంతి రాజు, బండారు కృష్ణయ్య, కోలా రామాంజనేయులు, కోల చిరంజీవి, కళ్ళు రాజేష్, వేల్పుల జకరయ్య, వేల్పుల షడ్రక్, కొర్రపాటి సుబ్బారావు, కొర్రపాటి చిన్న, తిరగాబత్తిన వెంకట చెన్ను, వంగపాటి గురవయ్య, వంగపాటి యోగేశ్వరరావు, వంగపాటి యోగయ్య, తిరగబత్తిన శ్రీను, జనుమాల ప్రసాదు, వేమ శ్రీను, వేమ నానయ్య, వేల్పుల బాజీ బాబు మొదలగు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తెలుగుదేశం నాయకులు,పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు .

## ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 10వ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు పదవ తరగతిలో విద్యార్థులు సాధించవచ్చని జరుగమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జరుగుమల్లిలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల అనంతరం విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఇక్కడ చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థి విద్యార్థులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ కార్యక్రమంలో అనంతరం డాన్సులు పాటలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జరపటం పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతోనే నిర్వహించినట్టు హెచ్‌ఎం తెలిపారు.



## జనం మెచ్చిన నాయకుడు ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు పంచాయతీలో శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాట్ నమోదు చేస్తున్న స్టేట్ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా గెలిచి మంచి పనులు చేసి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డిని మరొకసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటే రాబోయే రోజుల్లో కనిగిరి నియోజకవర్గం ఉన్నత స్థానానికి తీసుకువెళ్ల శక్తి మన ఉగ్ర నరసింహారెడ్డికి ఉన్నదని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, తిరపయ్య, తదితర తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని ధర్మవరం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం జరిగింది. పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు భూమి పూజకు అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట అవిశన ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఇ.వి.ఎంల వాడకంపై తహశీల్దార్లకు అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఎండ్లూరు డొంక సమీపాన గల పాత ఎస్ఎస్ఎన్ ఇంజనీరింగ్ కాలేజీలో సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో రాబోవు ఎన్నికల దృష్ట్యా సెక్టార్ ఆఫీసర్స్, తాసిల్దార్‌లు, సూపర్వైజర్స్‌కు సోమవారం ఇ.వి.ఎంల వాడకంపై అవగాహనను నియోజకవర్గం విఆర్వో వరకుమార్ ఇచ్చారు. దీనిపై బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ప్రతిరోజు గ్రామాలలో తాసిల్దార్ల పర్యవేక్షణలో ప్రజలకు అవగాహన ఇవ్వనున్నారు. చీమకుర్తి తాసిల్దార్ సురేష్, సంతనూతలపాడు తాసిల్దార్ ఐ.మీరా వలి, మద్దిపాడు తాసిల్దార్ పి.అనురాధ, ఎలక్షన్ డిటి ఎస్.శ్రీనివాసరావు, కె.రమేష్‌లు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా ఇరు పార్టీల నాయకులుసమన్వయంతో పనిచేయాలి



చుండూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు దిశగా ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు,అభిమానులు సమన్వయతో పనిచేయాలని రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీల విస్తృత స్థాయి సమావేశం చుండూరు మండలం వేటపాలెం గ్రామమునందలి కళ్యాణ మండపంలో సోమవారం మాజీ మంత్రి నక్కా ఆనంద బాబుఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రోబోయే 40 రోజులు చాలా ముఖ్యమైనవి. తెలుగు దేశం-జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడే గెలుపు దిశగా మనం అందరం సంసిద్ధులు అవ్వాలని చెపుతూ, నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త ఊసా రాజేష్ గారు,చుండూరు మండల తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్, బూత్,యూనిట్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు కరపత్రాలు పంపిణీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో టీడీపీబిజనసేనల ఉమ్మడి అభ్యర్థి ముత్తుములబిఅశోక్‌బిరెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని, అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ బిసిక్స్ పథకాల గురించి వివరించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, టిడిపి సీనియర్ నాయకులు ఎంపీటీసీ పూనూరు భూపాల్ రెడ్డి, దూదేకుల ఆదాం, ముప్పురి రాము, ఎస్ కే.రషీద్, శంకర్, సందు రమేష్, బీసు అరుణ్ కుమార్, మన్యాలు సుబ్రమణ్యం, పాపాయిపల్లి శ్రీను, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 195 పొగాకు బేళ్ళు విక్రయాలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో 195 పొగాకు బేళ్ళు అమ్మకాలు జరిగాయి. చిలంకూరు రైతులు 213 పొగాకు బేళ్లను వేలంలో ఉంచగా 195 అమ్ముడుపోయాయి.18బేళ్ళను తిరస్కరించారు.ఈ వేలంలో అత్యధికంగా రూ 230 అత్యల్పంగా రూ.200లు సరాసరి రూ.22లు ధర పలికింది. ఈ వేలంలో 14 కంపెనీలు పాల్గొన్నాయి.

# మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందాం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి జగన్మోహన్ రెడ్డిని అవకాశం కల్పించాలి బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 2024 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టేందుకు గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మళ్లీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టేందుకు గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు



ఆదిమూలపు సురేష్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. 2024లో జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే పేద ప్రజల బతుకులు తలరాతలు మారుతాయని ఈ అవకాశాన్ని ఎవరు మర్చిపోకుండా ప్రతి ఓటు వైసిపికి ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే గత ప్రభుత్వం అభివృద్ధి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేద ప్రజల సంక్షేమ కోసం చేసే ప్రతి పని ప్రజలను మనసులో చిరస్థాయిగా తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అని ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, ఒంగోలు నగర మహిళా విభాగ అధ్యక్షురాలు పళ్ళ అనురాధ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ రూపొందించిన పథకాలను ప్రజలకు వివరించాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను,పార్టీ నాయకులు క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్చార్జీలు ప్రజలకు వివరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఇబ్రహీంబేగ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ పార్టీ హామీలు గారూ పొందించిన మహాశక్తి,తల్లికి వందనం,దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు,అన్నదాత పథకం కింద వ్యతిరేకకు ఏడాదికి రూ 20వేలు, బీసీలకు రక్షణ చట్టం,ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పథకాలను వివరించాలన్నారు.ప్రతి వ్యక్తి ఓటర్




లిస్టులో పేర్లను తనిఖీ చేసుకోవాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రానున్న ఈ 40 రోజులు ప్రతి ఒక్కరూ పార్టీకి అంకితభవంతో కృషి చేయాలి అన్నారు. సమావేశంలో బట్టు మల్లికార్జునరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, యడ్ల జయసిలరావు,కనపర్తి సుందర్రావు,జంగం శ్యామ్సన్,పద్మజ,డొక్కు శ్రీనివాసరావులు, యార్లగడ్డ పాండు రంగారావు అధిక సంఖ్యలో జనసేన,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిమూలపు సురేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి: బాలినేని ప్రణీత్ రెడ్డి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుత రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా ఈ నియోజకవర్గ పంపించడం జరిగిందని ఒంగోలు ఎమ్మెల్యే తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం జరుగుమల్లి మండలం చింతలపాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఒంగోల్ శాసనసభ్యులు తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనిత్ రెడ్డి మాట్లాడుతూ కొండేపి నియోజవర్గం 2024లో ఆదిమూలపు సురేష్ బాబును అధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత నేజ వర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు నాయకులపై అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వైసిపి అధికారం వచ్చిన తర్వాత 2019 నుంచి ఇప్పటివరకు చేసిన



సంక్షేమ పథకాలే పేద ప్రజలకు ఒక వరం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, ఒంగోలు నగర మహిళా విభాగ అధ్యక్షురాలు పళ్ళ అనురాధ, పల్ల సురేష్ పాల్గొన్నారు.

## టీడీపీని గెలిపిద్దాం... అభివృద్ధికి బాటలు వేద్దాం

పామూరు, మేజర్‌న్యూస్: టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొడుగులూరి కిరణ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలోని బూత్ నెంబర్ 236లో బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొడుగులూరి కిరణ్ మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయి వైసీపీని బంగాళాఖాతంలో కలిపి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ఓటర్ల సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు



పెట్టాలంటే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఎంఎల్ఏగా, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి నాయకులు పూనాటి భాస్కర్, మన్నే చంద్రశేఖర్, మన్నే మాల్యాద్రి, పూనాటి చిన్న పుల్లయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో చింతలపాలెంలో అభివృద్ధి పనులు ప్రారంభం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులను సోమవారం సాయంత్రం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదగా ఈ భవనాలను ప్రారంభం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆ గ్రామ ఒంగోలు నగర మహిళ విభాగ అధ్యక్షురాలు పళ్ళ అనురాధ ఆదరణలో ఈ భవనాలను ప్రారంభం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన



మదన్ మనోహర్, మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, మండల జెఏసి కన్వీనర్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్లు అందజేత



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి రేపల్లె రూరల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 11వీల్ చైర్లు సోమవారం అందించారు.ఈ సందర్భ ంగా జరిగిన సభలో రోటరీ క్లబ్ అధ్యక్షు లు మాదాల మోహన్ లాల్ సక్సేనా, వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు లు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో క్లబ్ సభ్యులు వృద్ధులకు, పేషెంట్లకు అవసరమయ్యే వీల్ చైర్ లను అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వైద్యశాల సిబ్బందికి, వరికూటి అశోక్ బాబు చేతుల మీదుగా 11 వీల్ చైర్ లను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు,క్లబ్ సభ్యులు గొట్టుముక్కల బాపారావు,యార్లగడ్డ బుచ్చిరావు,ఏపూరి సాయే శ్వరరావు, గోవర్ధ నగిరి శేషాచల శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయి చెన్నయ్య,ఎంపీపీ దావూరి వెంకట లలితా మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువేదుల ఉదయ భాస్కరి బాలాజీ పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మానందరెడ్డి జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మాజీ ఏ ఎం సి చైర్మన్ దివంగత అట్ల బ్రహ్మానందరెడ్డి జయంతి వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐలాండ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డి ఆయన మండల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,మోపర్తి జాన్ ,అట్ల అయ్యప్పరెడ్డి, కంకిపాటి నరేంద్ర వర్మ ,పులుగు రాంబాబు రెడ్డి ( అగ్గిరాముడు ),కె.రామరాజు ,బోజరాజు ,మల్లిఖార్జున రెడ్డి, పిట్టు వెంకన్నరెడ్డి ,పెద్దిరెడ్డి, పి.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.